RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 115 | మే 22 శుక్రవారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 115 | May 22 Fryday 2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |


సంక్షేమ నిధి నుంచి జర్నలిస్టులకు ఆర్థిక సాయం 2

## విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశానికి చేరిన ప్రధాని మోదీ

### అధినేతలకు భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే కానుకల బహూకరణ

**న్యూఢిల్లీ జనసంఘర్షణ**

ఐదు దేశాల అధికారిక పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం నాటికి తిరిగి భారతదేశానికి చేరుకున్నారు. ఈ పర్యటనల సందర్భంగా ఆయన ఆయా దేశాల అధినేతలకు మన దేశ సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పే అరుదైన బహుమతులను అందజేశారు. ఇందులో భాగంగా ఇటలీ అధ్యక్షునికి ఒక ప్రత్యేకమైన పాలరాతి పెట్టెను కానుకగా ఇచ్చారు. లాపిస్ లాజులి, టర్కోయిస్, మాలకైట్, పగడం వంటి విలువైన రత్నాలతో చెక్కిన ఈ పెట్టె లోపల భారతీయ శాస్త్రీయ సంగీత దిగ్గజాలు పండిట్ భీమ్‌సేన్ జోషి, ఎం.ఎస్. సుబ్బులక్ష్మిల మధుర గీతాల సీడీలను ఉంచారు. అలాగే ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనీకి అస్సాం రాష్ట్రానికి చెందిన ప్రసిద్ధ ముగా పట్టు శాలువాతో పాటు మణిపూర్‌కు చెందిన విశిష్టమైన శిరురు లిలీ సిల్క్ స్కార్ఫ్‌ను ప్రధాని మోదీ బహుకరించారు. మరోవైపు, నెదర్లాండ్స్ ప్రధానమంత్రి రాబ్ జెట్టెన్‌కు భౌగోళిక గుర్తింపు (+× ఘుస్త్ర) కలిగిన అత్యంత ప్రాచీనమైన మధుబని పెయింటింగ్‌ను బహుమతిగా ఇచ్చారు. చేపల ఆకృతితో ఉన్న ఈ జానపద చిత్రకళ భారత్, నేపాల్ సరిహద్దుల్లోని మిథిలా ప్రాంతానికి చెందినది. పండగలు, శుభకార్యాల సమయంలో ప్రకృతిని, దేవతలను, పురాణ గాథలను ప్రతిబింబిస్తూ వేసే ఈ పెయింటింగ్‌ను అందించడం ద్వారా భారతీయ సాంప్రదాయ కళల గొప్పతనాన్ని ప్రధాని అంతర్జాతీయ వేదికపై మరోసారి చాటిచెప్పారు.



## ఉప్పల్ వేదికగా నేడు సన్‌రైజర్స్ మ్యాచ్

### బ్లాక్ టికెట్ల దందాపై పోలీసుల కొరడా




**హైదరాబాద్ జనసంఘర్షణ**

హైదరాబాద్‌లోని ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వేదికగా శుక్రవారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద జట్ల మధ్య జరగనున్న ఐపీఎల్ మ్యాచ్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే, ఈ మ్యాచ్‌కు ఉన్న విపరీతమైన క్రేజ్‌ను ఆసరాగా చేసుకుని కొందరు సాగిస్తున్న

➤ మిగతా 2వ పేజిలో..

## తెలుగు రాష్ట్రాల్లో నిప్పులు

### రికార్డు స్థాయికి చేరిన ఉష్ణోగ్రతలు

**విజయవాడ/ హైదరాబాద్ జనసంఘర్షణ**



ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎండల తీవ్రత రోజురోజుకూ మిన్నంటుతోంది. ఆకాశం నుంచి నిప్పుల వర్షం కురుస్తోందా అన్నట్లుగా ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి చేరుకోవడంతో ఉభయ రాష్ట్రాలు నిప్పుల కుంపటిలా మారాయి. గురువారం నాడు ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం (మార్కాపురం) జిల్లా కనిగిరిలో అత్యధికంగా 48.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా, పిడుగురాళ్లలో 48.1, కంకిపాడులో 47.7, వేటపాలెం, నందివాడల్లో 47.6 డిగ్రీల చొప్పున తీవ్రమైన ఎండలు నమోదయ్యాయి. అలాగే అచ్చంపేట, అద్దంకి, నందిగామ, చింతలపూడి, కంచికచర్ల, ఇంకొల్లు వంటి ప్రాంతాల్లోనూ పాదరసం 46 నుండి 47 డిగ్రీలకు పైగా పలికింది. ఏపీలోని 18 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల మార్కును దాటగా, సుమారు 200 మండలాల్లో 44 డిగ్రీల పైగా ఎండ తీవ్రత కొనసాగుతోంది. మరోవైపు తెలంగాణలో సైతం ఎండలు మండిపోతున్నాయి. పెద్దపల్లి జిల్లా ముత్తారం, సూర్యాపేట జిల్లా మునగాలలో అత్యధికంగా 46.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా.. చుంచుపల్లి, కురవి, జైనథ్, అక్కన్నపేట్ వంటి ప్రాంతాల్లోనూ 46 డిగ్రీలకు పైగా సెగలు కక్కాయి. రాష్ట్రంలోని దాదాపు 20 జిల్లాల్లో ఎండలు 46 డిగ్రీల గీతను దాటేశాయి.

➤ మిగతా 2వ పేజిలో..

## పాకిస్థాన్ కేంద్రంగానే పహల్గాం ఉగ్రదాడి కుట్ర

### ఎన్ఐఏ ఛార్జ్‌షీట్‌లో కీలక ఆధారాలు బహిర్గతం



**న్యూఢిల్లీ జనసంఘర్షణ**

జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాం పరిధిలో ఉన్న బైసరన్ లోయలో పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని జరిగిన ఉగ్రదాడి వెనుక పాకిస్థాన్ హస్తం ఉందనేందుకు జాతీయ దర్యాప్తు సంస్థ గట్టి ఆధారాలను సేకరించింది. ఈ ఘాతుకానికి సంబంధించిన వ్యూహ రచన, అమలు మరియు తదనంతర పరిణామాలన్నీ

➤ మిగతా 2వ పేజిలో..

## ధాన్యం కొనండి సీఎం గారూ

### కొనుగోలు కేంద్రాల్లో పంటల కొనుగోళ్ల సంక్షోభంపై సిఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ

**హైదరాబాద్ జనసంఘర్షణ**

తెలంగాణ రాష్ట్రంలో పంట కొనుగోళ్ల సంక్షోభం మరియు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. అష్టకష్టాలు పడి పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులు రోజుల తరబడి పడిగాపులు కాస్తూ, గుండె పగిలి కుప్పకూలుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం చలనం లేదని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు రోడ్లపైకి వచ్చి ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నా పాలకులు మొద్దునిద్ర వీడటం లేదని, ఇప్పటివరకు దాదాపు పదిమంది రైతులు వడదెబ్బకు మరియు ప్రభుత్వ నిర్లక్ష్యానికి బలై ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ హయాంలో మూడు నెలల ముందే ప్రణాళికలు సిద్ధం చేసి గన్నీ బ్యాగుల కొరత లేకుండా, సకాలంలో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేవారని గుర్తుచేశారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం గన్నీ బ్యాగుల కోసం రైతుల నుంచే డబ్బులు వసూలు చేసే దుస్థితి తెచ్చిందని విమర్శించారు. ముఖ్యమంత్రి తన కుర్చీని కాపాడుకోవడానికి ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొట్టడంపై ఉన్న శ్రద్ధలో ఒక్క శాతం కూడా అన్నదాతలపై పెట్టడం లేదని, చివరికి అకాల



వర్షాల నుండి పంటను కాపాడుకోవడానికి కనీసం టార్పాలిన్లు కూడా సమకూర్చలేకపోయారని దుయ్యబట్టారు.

➤ మిగతా 2వ పేజిలో..

## కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త

### కనీస వేతనాలు పెంచుతూ సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం

**హైదరాబాద్ జనసంఘర్షణ**

తెలంగాణలోని కోటి మందికి పైగా ఉన్న కార్మికులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీపి కబురు అందించారు. రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కార్మికుల కనీస వేతనాలను భారీగా పెంచుతున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నష్టపోయిన 1.11 కోట్ల మంది కార్మికులకు న్యాయం చేసేందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో వేసిన కేబినెట్ సబ్ కమిటీ సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించిందని పేర్కొన్నారు. కార్మికులను నాలుగు విభాగాలుగా, పని ప్రాంతాలను మూడు జోన్లుగా విభజించి ఈ వేతనాల పెంపును నిర్ణయించారు. దీని ప్రకారం అన్‌స్కిల్డ్ కార్మికుల వేతనం రూ.12,750 నుంచి రూ.16 వేలకు, సెమీ స్కిల్డ్ వేతనం రూ.13,152 నుంచి రూ.17 వేలకు, స్కిల్డ్ కేటగిరీ వేతనం రూ.13,772 నుంచి రూ.18,500కు మరియు హైలీ స్కిల్డ్ వేతనం రూ.14,607 నుంచి రూ.20 వేలకు పెరగనుంది. ఈ నూతన వేతనాలు జూన్ 1, 2026 నుండి అమల్లోకి వస్తాయని సీఎం స్పష్టం చేశారు. యువత కేవలం ఐటీ రంగం వైపే



చూడకుండా సాంకేతిక నైపుణ్యాలు పెంచుకుని అంతర్జాతీయ అవకాశాలను అందుకోవాలని, ఇందుకోసమే ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీని తెచ్చిందని చెప్పారు. అదే వేదికగా ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులపై ముఖ్యమంత్రి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు ఇప్పటికే 80 శాతం పూర్తయ్యాయని, మిగిలిన ప్రక్రియను కూడా త్వరలోనే ముగిస్తామని చెబుతూ.. ప్రతిపక్షాలు రైతుల సమస్యలపై శవ

➤ మిగతా 2వ పేజిలో..

# ధాన్యం కొనండి సీఎం గారూ

**మొదటిపేజీ తరువాయి..** రైతులు తీవ్ర ఆందోళనల్లో ఉంటే ప్రభుత్వం పర్యాటక వారోత్సవాలు నిర్వహించాలనుకోవడం దారుణమని, మే 23న జరగబోయే మంత్రివర్గ (కేబినెట్) సమావేశంలోనైనా ఈ పంట కొనుగోళ్ల సంక్షోభంపై కళ్లు తెరిచి తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త

**మొదటిపేజీ తరువాయి..** రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. కేటీఆర్ ఇంకా తానే అధికారంలో ఉన్నాననే భ్రమల్లో బతుకుతున్నారని ఎద్దేవా చేశారు. పోక్సో కేసులో బండి సంజయ్ కుమారుడు భగీరథను పోలీసులే చట్టప్రకారం అరెస్ట్ చేశారని, ఇందులో రాజకీయం ఏమీ లేదని స్పష్టం చేశారు. కేటీఆర్ బావమరిది ఫామ్‌హౌస్ కేసులోనైనా, బండి భగీరథ విషయంలోనైనా పోలీసులు నిబంధనల ప్రకారమే నోటీసులు ఇచ్చి దర్యాప్తు చేస్తున్నారని వివరించారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణనను సుప్రీంకోర్టు సమర్థించడాన్ని స్వాగతిస్తూ, దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణనను కూడా చేర్చాలని కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

# తెలుగు రాష్ట్రాల్లో నిప్పులు

**మొదటిపేజీ తరువాయి..** ఉదయం నుంచే మొదలవుతున్న తీవ్రమైన ఉక్కపోత, వడగాల్పుల కారణంగా జనం ఇళ్ల నుంచి బయటకు రావడానికే జంకుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, రోగులు ఈ వాతావరణానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రానున్న సోమవారం వరకు ఈ ఎండల తీవ్రత ఇలాగే కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# ఉప్పల్ వేదికగా నేడు సన్‌రైజర్స్ మ్యాచ్

టికెట్ల బ్లాక్ మార్కెట్ దందా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆన్‌లైన్ విక్రయాలు ప్రారంభమైన కొద్దిసేపటికే టికెట్లు పూర్తిగా అమ్ముడయ్యాయంటూ (సోల్డ్ అవుట్) బోర్డులు పెట్టడంపై క్రికెట్ ప్రేమికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ముఠాలు ముందస్తు ప్రణాళికతో పెద్ద ఎత్తున టికెట్లను చేజిక్కించుకుని, వాటిని సోషల్ మీడియా వేదికగా మరియు స్టేడియం వెలుపల భారీ ధరలకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నాయని, ప్రత్యేకించి జొమాటో డిస్ట్రిక్ట్ యాప్ ద్వారా జరిగిన బుకింగ్స్‌పై అనుమానాలు ఉన్నాయని అభిమానులు ఆరోపిస్తున్నారు. దీనివల్ల అసలైన క్రీడాభిమానులకు సాధారణ ధరల్లో టికెట్లు దొరకకుండా పోతున్నాయనే ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఈ అక్రమ విక్రయాలపై మల్కాజ్‌గిరి పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. ఇప్పటికే బ్లాక్ టికెట్ల దందాకు సంబంధించి దాదాపు 10 కేసులు నమోదు చేసినట్లు వెల్లడించిన పోలీసులు.. మ్యాచ్ ముగిసే వరకు స్టేడియం పరిసర ప్రాంతాలతో పాటు ఆన్‌లైన్ వేదికలపై గట్టి నిఘా ఉంచుతామని స్పష్టం చేశారు. అధిక ధరలకు టికెట్లు విక్రయించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ, అభిమానులు కూడా కేవలం అధికారిక మార్గాల ద్వారానే టికెట్లు కొనుగోలు చేయాలని పోలీసులు సూచించారు.

# పాకిస్థాన్ కేంద్రంగానే పహల్గాం ఉగ్రదాడి కుట్ర

పాక్ భూభాగం నుంచే సాగాయని ఎన్ఐఏ తన ఛార్జ్‌షీట్‌లో స్పష్టం చేసింది. దాడి జరిగిన వెంటనే లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' సామాజిక మాధ్యమాల ద్వారా ఈ బాధ్యతను భుజాన వేసుకుంది. అంతర్జాతీయంగా ఒత్తిడి రావడంతో ఆ తర్వాత వెనక్కి తగ్గినప్పటికీ, ఆ ప్రకటనలు వచ్చిన ఐపీ అడ్రస్‌లు, ఫోన్ నంబర్లు అన్నీ పాకిస్థాన్‌కు చెందినవేనని దర్యాప్తులో తేలింది. భద్రతా దళాలు చేపట్టిన 'ఆపరేషన్ మహాదేవ్' ఎన్‌కౌంటర్‌లో హతమైన ఉగ్రవాదులు ఫైజల్ జాట్, హబీబ్ తాహిర్, హమ్జా అఫ్ఘానీల నుంచి స్వాధీనం చేసుకున్న మొబైల్ ఫోన్లు లాహోర్, కరాచీ నగరాలలో కొనుగోలు చేసినట్లు ఆధారాలు లభించాయి. ఈ కుట్రకు ముఖ్య సూత్రధారి అయిన టీఆర్ఎఫ్ ఉగ్రవాది సైఫుల్లా అలియాస్ సాదిజ్ జాట్ ఆదేశాల మేరకే స్థానికంగా రెక్కి నిర్వహించారని, దాడి జరిగిన సమయంలోనూ అతడు నిరంతరం ఫోన్ కాల్స్ ద్వారా ఉగ్రవాదులకు మార్గదర్శనం చేస్తూ ఎలా తప్పించుకోవాలో వివరించాడని ఎన్ఐఏ సాంకేతిక ఆధారాలతో నిరూపించింది. ఈ దారుణ ఘటనతో తమకు ఎలాంటి సంబంధం లేదని పాకిస్థాన్ అంతర్జాతీయ వేదికలపై బుకాయించే ప్రయత్నం చేసినప్పటికీ, అమాయకుల ప్రాణాలను బలిగొన్న ఈ ఉగ్రవాద నెట్‌వర్క్ మూలాలు పాక్‌లోనే ఉన్నాయని ఎన్ఐఏ తన దర్యాప్తు ద్వారా నిగ్గుతేల్చింది.

# పర్యాటక రంగానికి 'డిజిటల్' బూస్ట్

**సోలార్ ఎనర్జీ నిల్వ... సింగరేణికి సిరులు..**

**మిగులు సోలార్ విద్యుత్‌కు విలువ తెచ్చిన సింగరేణి**

**సోలార్ విద్యుత్ను నిల్వ చేస్తున్న బీఈఎస్ఎస్**

**తొలి అతిపెద్ద ప్రాజెక్టు సింగరేణిలో ఏర్పాటు**

**నాలుగు నెలల్లోనే సత్ఫలితాలు**

**హైదరాబాద్, మే21 :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు రాష్ట్రంలోనే తొలిసారిగా సింగరేణిలో ఏర్పాటు చేసిన బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్ సత్ఫలితాన్ని ఇస్తోంది. పగటిపూట ఉత్పత్తి జరిగే సోలార్ విద్యుత్తులో వినియోగించబడని విద్యుత్తును ఉచితంగా గ్రిడ్ కు సరఫరా చేయకుండా, బ్యాటరీలో నిలువ చేసుకొని, అవసరమైనప్పుడు వాడుకునే అవకాశం కలిగించే ఈ వ్యవస్థ సింగరేణికి ఆర్థిక లబ్ది చేకూర్చుతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల మేరకు నాలుగు నెలల క్రితం మందమర్రి ఏరియాలోని 28 మెగావాట్ల సింగరేణి సోలార్ ప్లాంట్‌కు అనుబంధంగా 1 మెగావాట్ బ్యాటరీ ఎనర్జీ సిస్టమ్ నెలకొల్పడం జరిగింది. ఇందు కోసం రూ. 2.5 కోట్లను యాజమాన్యం వెచ్చించింది. రాష్ట్ర ప్రభుత్వం సౌర విద్యుత్తుకు అందిస్తున్న ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకొని సింగరేణితో సహా పలు రాష్ట్ర సంస్థలు సోలార్ విద్యుత్ ను ఉత్పత్తి చేస్తున్నాయి. సింగరేణి సంస్థ ఇప్పటికే 8 చోట్ల 245.5 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ ఎ÷–లాంట్లను ఏర్పాటు చేసింది. వీటిలో 147 మెగావాట్ల సామర్థ్యం గల ప్లాంట్లను ఓపెన్ యాక్సెస్ ప్లాంట్లుగా, మిగిలిన 98.50 మెగావాట్ల సామర్థ్యం గల్ల ప్లాంట్ ను ఇన్ హౌజ్ ప్లాంట్ ్లగా గుర్తించి తెలంగాణ విద్యుత్తు గ్రిడ్డులకు అనుసంధానం చేసింది. ఈ ఇన్ హౌజ్ ్లాంట్ ట్ల విద్యుత్తును కూడా తెలంగాణ విద్యుత్ శాఖ గ్రిడ్లకు అనుసంధానం చేసినప్పటికీ విద్యుత్ ఒప్పందం ప్రకారం ఇక్కడ స్థానిక అవసరాలకు వాడగా మిగిలిన విద్యుత్తుకు మాత్రం తెలంగాణ డిస్కము ఎటువంటి చెల్లింపులు జరపదు. మిగులు విద్యుత్తును కేవలం ఉచితంగానే గ్రిడ్డుకు సరఫరా చేయాల్సి ఉంటుంది. ఈ విధంగా ఇన్ హౌస్ ఎ÷–లాంట్ల నుండిరోజుకు వేలాది యూనిట్ల మిగులు విద్యుత్తును ఎటువంటి ఆర్థిక ప్రయోజనం లేకుండా గ్రిడ్ కు సరఫరా చేయడం జరుగుతోంది. అయితే ఈ మిగులు విద్యుత్తును కూడా సొమ్ము చేసుకోవాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు సింగరేణి సంస్థ రాష్ట్రంలోనే తొలిసారిగా ఒక మెగావాట్ సామర్థ్యం గల బీఈఎస్ఎస్ ను మందమర్రి ఎ÷–లాంట్ లో ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసింది. మందమర్రి లో గల 28 మెగావాట్ల సోలార్ ప్లాంట్ సమర్థంగా పనిచేస్తూ మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియా లలోని గనులకు, కాలనీలకు అవసరమైన విద్యుత్తును అందిస్తోంది. అయితే స్థానిక విద్యుత్తు అవసరాలకు సరిపోగా ఇంకా కొంత విద్యుత్తు మిగిలిపోతుంది. ఈ నేపథ్యంలో మందమర్రి ఎ÷–లాంటు లో జనవరి నెలలో బ్యాటరీ ఎనర్జీ స్టోరీ సిస్టం ను సింగరేణి ఏర్పాటు చేసింది. అప్పటి నుండి ఇప్పటి వరకు బిఈఎస్ఎస్ యూనిట్ స్థానిక అవసరాలకు వినియోగించగా ఇంకా మిగిలిన 3,35,485 యూనిట్ల విద్యుత్తును నిల్వ చేసుకొని అవసరమైన సందర్భంలో వినియోగించుకుంది. తద్వారా సింగరేణి సంస్థకు రూ. 25,66,460 ఆర్థిక లబ్ది చేకూరింది. ఇక మెగావాటు సామర్థ్యం గల బీఈఎస్–ఎస్ యూనిట్ ఇంత పెద్ద మొత్తంలో విద్యుత్తును ఆదా చేయడం విశేషం. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ఇక్కడ ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసిన బీఈఎస్ఎస్ విజయవంతం అవడంపై సింగరేణి యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా మరిన్ని ప్రాజెక్టులను చేపట్టేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు యాజమాన్యం ప్రకటించింది.

## భారత ముఖచిత్రాన్ని మార్చిన రాజీవ్

**వర్ధంతి సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి నివాళి**

**హైదరాబాద్, మే21 :**
భారతదేశ ముఖచిత్రాన్ని మార్చిన మహోన్నత నాయకుడు, మాజీ ప్రధాని, 'భారత రత్న' స్వర్గీయ రాజీవ్ గాంధీ అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో ఉన్న తన నివాసంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన రాజీవ్ గాంధీ సేవలు స్మరించుకున్నారు. భారతదేశాన్ని 21వ శతాబ్దంలోకి నడిపించిన ఘనత, ఆధునిక సాంకేతిక విప్లవానికి నాంది పలికిన దార్శనికుడు రాజీవ్ గాంధీ. దేశంలో ఐటీ, టెలికాం రంగాల్లో నేడు మనం చూస్తున్న పురోగతి ఆయన వేసిన పునాదే. దేశ సమగ్రత, ఐక్యత కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన అమరవీరుడు రాజీవ్ గాంధీ. ఆయన ఆశయ సాధన కోసం, దేశ పురోభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలి.' అని పేర్కొన్నారు.రాజీవ్ గాంధీ చూపిన శాంతి, సామరస్యం, లౌకికవాద మార్గంలో నడుస్తూ, బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలు, అభిమానులు పాల్గొని అంజలి ఘటించారు.

## రాజీవ్‌కు భట్టి ఘన నివాళి

**న్యూఢిల్లీ, మే21 :**
భారతరత్న, దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా న్యూఢిల్లీలోని 'వీర్ భూమి' వద్ద డిప్యూటి సిఎం భట్టి విక్రమార్కక ఘన నివాళు లు అర్పించడం జరిగింది. భారతదేశాన్ని ఆధునిక సాంకేతిక యుగం వైపు నడిపించిన మహోన్నత నాయకుడు రాజీవ్ గాంధీ అన్నారు. నవ భారత నిర్మాణం కోసం, యువతకు ఓటు హక్కు కల్పించి వారి సాధికారత కోసం ఆయన చూపిన దూరదృష్టి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకం. దేశ ప్రగతి కోసం, ప్రజాస్వామ్య విలువల రక్షణ కోసం ఆయన చేసిన త్యాగాలు వృథా కావన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాల సాధనలో, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ప్రజా సేవకు నిరంతరం పునరంకితమౌతాం అని పిలుపునిచ్చారు.

# సంక్షేమ నిధి నుంచి జర్నలిస్టులకు ఆర్థిక సాయం

**21 మందికి మంజూరు చేసినట్లు వెల్లడి**

**హైదరాబాద్, మే21 :**
జర్నలిస్టుల సంక్షేమ నిధి నుంచి 21 మందికి ఆర్థిక సహాయం మంజూరు చేసినట్లు తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారంనాడు నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమి కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో జర్నలిస్టుల సంక్షేమ నిధి కమిటీ 5వ సమావేశం చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఆర్థిక సహాయం కోసం వచ్చిన 29 దరఖాస్తులను కమిటీ సభ్యులు పరిశీలించి 17 మంది మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు, తీవ్ర ప్రమాదాలకు గురైన, దీర&ఝకాలికంగా అనారోగ్యం బారిన పడిన నలుగురు జర్నలిస్టులకు కూడా కమిటీ ఆర్థిక సహాయం మంజూరు చేసింది. కమిటీ సమావేశంలో ఎంపికైన 17 మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు ఒక లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయం, అలాగే ఆయా కుటుంబాలకు ప్రతి నెల మూడు వేల రూపాయల చొప్పున పెన్షన్ ఐదు సంవత్సరాల పాటు అందజేస్తామని ఆయన తెలిపారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబాలలో ఎల్.కే.జి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న ఇద్దరు పిల్లలకు ఒక్కొక్కరికి నెలకు ఒక వెయ్యి రూపాయల చొప్పున ట్యూషన్ ఫీజును మంజూరు చేస్తున్నట్లు ఆయన వివరించారు. నలుగురు అనారోగ్యం బారిన పడిన వర్కింగ్ జర్నలిస్టులకు జర్నలిస్టుల సంక్షేమ నిధి నుంచి ఆర్థిక సహాయం మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. కమిటీ సమావేశంలో సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ డి.ఎస్. జగన్, మీడియా అకాడమి కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర రావు, అకౌంట్స్ ఆఫీసర్ పూర్ణ చందర్ రావు, మేనేజర్ డి.ఆర్.ఎస్. శైలేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మ్యూల్ అకౌంట్లతో సైబర్ మోసాలు ఫ్రాడ్ చేస్తున్న ఒకరి అరెస్ట్

**హైదరాబాద్, మే21 :**
సైబర్ క్రైమ్ పోలీస్, ఎస్ ఓ టీ, సైబరాబాద్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో సైబర్ మోసాలకు మ్యూల్ బ్యాంక్ అకౌంట్లు సరఫరా చేస్తున్న ఒక నిందితుడిని అరెస్ట్ చేశారు. నిందితుడు, అతని సహచరులు ట్రేడింగ్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, ఆన్‌లైన్ గేమింగ్, స్టాకింగ్, పార్ట్‌టైమ్ జాబ్ ఫ్రాడ్స్ మరియు ఇతర ఆన్‌లైన్ ఆర్థిక మోసాలలో ఈ మ్యూల్ అకౌంట్లను ఉపయోగించి
అమాయక ప్రజల నుండి భారీ మొత్తంలో డబ్బును మోసపూరితంగా సేకరించినట్లు విచారణలో బయటపడింది. ఈ అకౌంట్లు ట్రేడింగ్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, గేమింగ్, పార్ట్‌టైమ్ జాబ్ ఫ్రాడ్స్ వంటి సైబర్ నేరాలకు ఉపయోగిస్తారని తెలిసినా, సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో నిందితుడు అంగీకరించాడు. తరువాత తనకు చెందినవి మరియు ఇతరుల బ్యాంక్ అకౌంట్లను సేకరించి, ఎటిఎం కార్డులు, క్రెడిట్కార్డులు, పాస్‌బుక్స్, చెక్‌బుక్స్ మరియు ఇతర బ్యాంకింగ్ పత్రాలను సైబర్ నేరగాళ్లకు కమిషన్ కోసం అందజేశాడు. విచారణలో కొంతమంది సంబంధిత బ్యాంక్ ఉద్యోగులు నిందితులతో కుమ్మక్కై అకౌంట్లు తెరవడం మరియు వాటిని సైబర్ మోసాలకు సరఫరా చేయడంలో సహకరించినట్లు ప్రాథమికంగా వెలుగులోకి వచ్చింది. ఈ కోణంలో మరింత దర్యాప్తు కొనసాగుతోంది. సైబర్ నేరగాళ్లు ప్రస్తుతం 'మ్యూల్ అకౌంట్లు' ద్వారా మోసపూరితంగా సంపాదించిన డబ్బును ట్రాన్స్‌ఫర్ చేయడం, విత్‌డ్రా చేయడం మరియు మనీలాండరింగ్‌కు ఉపయోగిస్తున్నారు. ముఖ్యంగా డిజిటల్ అరెస్ట్, ట్రేడింగ్ ఫ్రాడ్, ఫేక్ ఇన్వెస్ట్మెంట్, గేమింగ్ యాప్స్, లోన్ యాప్స్, జాబ్ ఫ్రాడ్స్ వంటి కేసుల్లో ఈ అకౌంట్లు కీలక పాత్ర పోషిస్తున్నాయి

# బక్రీద్ సెలవు 27న కాదు...28కి మార్పు

**అమరావతి, మే21** ముస్లిం లు భక్తిశ్రద్ధలతో జరుపుకునే బక్రీద్ పండగ సెలవు దినాన్ని మారుస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ముందుగా ప్రకటించిన మే 27న కాకుండా మే 28వ తేదీన ఈ బక్రీద్ సెలవు దినంగా ఉంటుందని స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలకు ఈ మార్పు వర్తిస్తుందని జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. గతంలో ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన వార్షిక క్యాలెండర్ ప్రకారం.. మే 27వ తేదీ బక్రీద్ సెలవుగా ప్రకటించారు. అయితే చంద్రదర్శనం ఆధారంగా పండుగ తేదీ మారింది. దాంతో సెలవు రోజును కూడా మార్చాలని ఏప రాష్ట్ర వక్ఫ్ బోర్డు ముఖ్య కార్య నిర్వాహణాధికారి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వక్ఫ్ బోర్డు సీఈవో చేసిన విజ్ఞప్తిని ప్రభుత్వం పరిశీలించింది. అనంతరం సెలవును మే 28కి మారుస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జోవో జారీ చేశారు.

# హక్కుల పోరులోనూ మానవత్వం

భద్రాచలం మే 21 (జన సంఘర్షణ)

ప్రజాస్వామ్యంలో నిరసన అనేది హక్కు మాత్రమే కాదు, వ్యవస్థలోని లోపాలను సరిదిద్దే ఒక శక్తివంతమైన సాధనం అని భద్రాచలం డివిజన్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ నిరూపించింది. ఏఓసీడీ – టీటీసీడీఏ పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన జీఎస్సార్ 220, 817 జీవోలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన 24 గంటల దేశవ్యాప్త బంద్ భద్రాచలం డివిజన్‌లో అపూర్వ విజయవంతమైంది. తమ వ్యాపార ప్రయోజనాల కంటే కూడా, భవిష్యత్తులో సామాన్యుడికి ఔషధాలు భారంగా మారకూడదనే ఉద్దేశంతో డివిజన్ వ్యాప్తంగా ఉన్న మెడికల్ షాపుల నిర్వాహకులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేసి ఈ నిరసనలో భాగస్వామ్యమయ్యారు. ఈ ఉద్యమంలో అత్యంత అభినందించదగ్గ ఆలోచింపజేసే అంశం ఏమిటంటే–తమ నిరసన ఏ ఒక్క ప్రాణానికి శాపంగా మారకూడదనే ఉన్నతమైన ఆశయంతో, అత్యవసర వైద్య సేవలకు మినహాయింపు ఇవ్వడం. స్థానిక టూరిజం హోటల్ ప్రాంగణం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు సాగిన భారీ బైక్ ర్యాలీ, అటుపై జరిగిన శాంతియుత నిరసన ప్రదర్శనలు లౌక్యంతో, క్రమశిక్షణతో కూడిన పౌర సమాజ ప్రతిబింబంగా నిలిచాయి. కేంద్ర ప్రభుత్వ ఏకపక్ష వైఖరికి వ్యతిరేకంగా సాగిన ఈ శ్రేణుల గళం, సామాన్య ప్రజల పక్షాన నిలబడాలనే వారి ఆవేదనను స్పష్టం చేసింది. ఈ న్యాయమైన పోరాటానికి కార్మిక, సామాజిక వర్గాల నుండి లభించిన అపారమైన మద్దతు ఈ ఉద్యమ తీవ్రతను, దాని వెనుక ఉన్న న్యాయాన్ని చాటిచెబుతోంది. సిపిఎం సీనియర్ నాయకులు బాల నరసా రెడ్డి, సిఐటియు జిల్లా కన్వీనర్ ఏజే.రమేష్, బందారు శరత్ ఈ ర్యాలీలో స్వయంగా పాల్గొని, కార్పొరేట్ శక్తులకు మేలు చేసే విధానాలను నిరసిస్తూ కెమిస్ట్‌లకు అండగా



నిలిచారు. భద్రాచలం పట్టణంతో పాటు దుమ్ముగూడెం, చర్ల, బూర్గంపహాడ్ మండలాల నుండి తరలివచ్చిన కెమిస్టు, ఫార్మసిస్టు ఈ ఐక్యత– వ్యవస్థలో మార్పు కోసం సాగే ఏ పోరాటమైనా ప్రజాస్వామ్యయుతంగా, బాధ్యతాయుతంగా ఎలా చేయాలో నేర్పే ఒక నిదర్శనం.

# ఇల్లందులో రాజీవ్ గాంధీ వర్ధంతి

❑ ఆధునిక భారత శిల్పికి ఇల్లందు నీరాజనం

ఇల్లందు మే 21 (జన సంఘర్షణ)

రాజకీయాలు, అధికారాలు కాలగమనంలో మారుతుండవచ్చు కానీ, దేశ భవిష్యత్తును మార్చిన మహనీయుల ఆలోచనలు మాత్రం నిరంతరం సజీవంగానే ఉంటాయి. నవ భారత నిర్మాణంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికి, దేశాన్ని ప్రగతి పథంలో నడిపిన స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి వేడుకలు ఇల్లందు నియోజకవర్గంలో అత్యంత గౌరవప్రదమైన వాతావరణంలో జరిగాయి. కేవలం ఒక రాజకీయ కార్యక్రమంగా కాకుండా, దేశ చరిత్రను, త్యాగాలను స్మరించుకునే ఒక సామాజిక బాధ్యతగా ఈ సందర్భం నిలిచింది. స్థానిక శాసనసభ్యులు కోరం కనకయ్య మార్గదర్శకత్వంలో, టౌన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోళ్ళ సూర్యం, మండల రాంమహేష్‌ల అధ్యక్షతన ఎమ్మెల్యే కార్యాలయం, జగదాంబ సెంటర్‌లలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రేణులతో కలిసి నివాళులర్పించిన ఎమ్మెల్యే కనకయ్య, దేశం కోసం ప్రాణాలర్పించిన నెహ్రూ–గాంధీ కుటుంబ ప్రస్థానాన్ని గుర్తుచేశారు. ఒక గొప్ప నాయకుడిని ఇంత చిన్న వయసులోనే దేశం కోల్పోవడం పూడ్చలేని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కోరం కనకయ్య చేసిన ప్రసంగం సభలోని ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేసింది. నేడు మనం అనుభవిస్తున్న





డిజిటల్ విప్లవం, ఐటీ రంగానికి పునాది వేసింది నాడే రాజీవ్ గాంధీ తెచ్చిన టెలికాం సంస్కరణలేనని ఆయన గుర్తుచేశారు. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు అంతర్జాతీయ స్థాయి నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో ఆయన స్థాపించిన 'జవాహర్ నవోదయ విద్యాలయాలు' నేడు దేశానికి ఎంతోమంది మేధావులను అందిస్తూ అక్షర విప్లవాన్ని సృష్టిస్తున్నాయని కొనియాడారు. గత కాలపు మహనీయుల ఆశయాలు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వాటిని ఆచరణలోకి తీసుకువచ్చిందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పేదరికం లేని సమాజ స్థాపనే లక్ష్యంగా.. ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ళు, చారిత్రాత్మక రైతు రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, ప్రతి ఇంటా ప్రగతి వెలుగులు నింపుతున్నామని ఆయన ఈ సందర్భంగా వివరించారు. ప్రస్తుత దేశ రాజకీయ ముఖచిత్రాన్ని విశ్లేషిస్తూ.. నాడు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ లు ఏ ఆశయం కోసమైతే శ్రమించారో, నేడు రాహుల్ గాంధీ అదే నిబద్ధతతో, ప్రజాస్వామ్య రక్షణే ధ్యేయంగా అప్రతిహతంగా పోరాడుతున్నారని కనకయ్య పేర్కొన్నారు. కేంద్రంలోని పాలకుల ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ దేశ ప్రజల పక్షాన నిలుస్తున్న రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూసేంతవరకు కాంగ్రెస్ శ్రేణులంతా ఐక్యతతో, అదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రగతి స్మరణ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దొడ్డా కిరణ్ మిత్ర డానెయల్, వైస్ చైర్మన్ పెండేల రాజు, కో–ఆప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి, మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, పులిగండ్ల మాధవ రావు, దిశ కమిటీ మెంబర్ బానోత్ శారద, సర్పంచుల సంఘం అధ్యక్షురాలు పాయం స్వాతి వంటి ప్రముఖులతో పాటు కౌన్సిలర్లు, సర్పంచులు, శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నాయకత్వ పటిమకు, కార్యకర్తల క్రమశిక్షణకు అద్దం పట్టిన ఈ నివాళి కార్యక్రమం, ఇల్లందు రాజకీయాల్లో ఒక సానుకూల ప్రగతి సంకేతాన్ని పంపింది.

# చిరు వ్యాపారుల జీవితాల్లో స్థిరత్వపు వెలుగులు

❑ ఎమ్మెల్యే కోరం కనకయ్య చొరవ: ఇల్లందు చిరు వ్యాపారులకు 'మోడల్ మార్కెట్' గదుల పంపిణీ

ఇల్లందు మే 21 (జన సంఘర్షణ)

అట్టడుగు వర్గాల ఆర్థిక అభ్యున్నతి, స్థానిక వ్యాపారుల ఆత్మగౌరవ రక్షణే ధ్యేయంగా సాగే నగర ప్రణాళికలు ప్రజాస్వామ్యానికి నిజమైన అందాన్ని ఇస్తాయి. ఈ దిశగా ఇల్లందు పట్టణంలో అడుగుపడిన మరో చారిత్రాత్మక ప్రగతి ఘట్టం.. నూతన మోడల్ మార్కెట్ గదుల పంపిణీ. పురపాలక సంఘం పరిధిలోని 17, 18 వార్డుల పరిధిలో గల మర్వాడీ ఫంక్షన్ హాల్‌లో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ముఖ్య అతిథిగా హాజరై, అర్హులైన చిరు వ్యాపారులకు నూతన మార్కెట్ గదుల తాళాలను అందజేశారు. ఒకప్పుడు తానే స్వయంగా ఈ మార్కెట్ నిర్మాణానికి బీజం వేసి, నేడు దానిని పూర్తి చేసి వ్యాపారుల చేతుల్లో పెట్టడం పట్ల ఎమ్మెల్యే తన సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధిగా కోరం కనకయ్య తీసుకున్న కొన్ని నిర్ణయాలు, చేసిన సూచనలు ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేసేలా ఉన్నాయి. గోవింద్ సెంటర్ వద్ద ట్రాఫిక్‌కు ఇబ్బందిగా మారుతున్న చిరు వ్యాపారులను కూడా ఈ మోడల్ మార్కెట్ లోపలికే తరలించాలని అధికారులను ఆదేశించడం ద్వారా అటు వ్యాపారులకు శాశ్వత ఉపాధి ఆశ్రయం, ఇటు పట్టణానికి ట్రాఫిక్ లేని సుందర రూపం ఒకేసారి సాధ్యపడనున్నాయి. కేవలం వసతులు కల్పించడమే కాదు, ఆ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారానే వినియోగదారులను ఆకర్షించగలమని, అది వ్యాపారుల సామాజిక బాధ్యత అని ఆయన గుర్తుచేయడం విశేషం. పట్టణ ప్రణాళికలో దూరదృష్టి ఎంత అవసరమో నిరూపిస్తూ.. మార్కెట్‌కు వచ్చే ప్రజల



వాహనాల పార్కింగ్ కోసం పాత మార్కెట్ స్థలాన్ని వినియోగించాలని ఎమ్మెల్యే కనకయ్య అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ నిర్ణయం భవిష్యత్తులో వాహనాల రద్దీ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూపుతుంది. ప్రజాప్రతినిధులు కేవలం భవనాలను ప్రారంభించడమే కాకుండా, ప్రజల సౌకర్యార్థం అనుబంధ మౌలిక వసతులపై కూడా దృష్టి సారించినప్పుడే ఆ సంస్కరణలు పూర్తిస్థాయిలో విజయవంతమవుతాయనడానికి ఈ సమీక్షా సమావేశమే ఒక ఉత్తమ ఉదాహరణ. ఈ సమున్నత ప్రగతి కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దొడ్డా కిరణ్ మిత్ర డానెయల్, వైస్ చైర్మన్ పెండేల రాజులతో పాటు కో–ఆప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి, హసీనా, కాంగ్రెస్ పార్టీ టౌన్, మండల అధ్యక్షులు బోళ్ళ సూర్యం, రాంమహేష్‌లు పాల్గొన్నారు. అలాగే కౌన్సిలర్లు సైదిమియా, అజ్మీర వంశీ, చిల్లా విజయభారతి, మెరుగు కార్తీక్, సోని భాయ్ కోరి, నీరుడు ఉపేంద్ర, ఎం.డి జాఫర్, నీలపు రమేష్, కొర్లపాటి కిరణ్, పాబోలు స్వాతి, శనిగరపు శ్రుతి మరియు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన వ్యాపారస్థులు ఈ వేడుకను జయప్రదం చేశారు. పాలకవర్గం–అధికారుల ఉమ్మడి సంకల్పంతో ఇల్లందు చిరు వ్యాపారుల జీవితాల్లో సరికొత్త స్థిరత్వపు వెలుగులు నిండాయి.

# వెలుగుల బాటలో 11వ వార్డు

ఇల్లందు మే 21 (జన సంఘర్షణ)



నాయకత్వానికి చిత్తశుద్ధి తోడైతే ప్రజాసమస్యల పరిష్కారం ఎంత వేగంగా జరుగుతుందో చెప్పడానికి ఇల్లందు మున్సిపాలిటీలో జరుగుతున్న శరవేగపు అభివృద్ధి పనులే నిదర్శనం. స్థానిక శాసనసభ్యులు కోరం కనకయ్య అకుంఠిత దీక్షతో, ప్రజాక్షేమమే పరమావధిగా సాగిస్తున్న ప్రగతి ప్రస్థానంలో భాగంగా.. గౌరవ మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర, వైస్ చైర్మన్ పెండ్యాల రాజుల సమర్థవంతమైన పర్యవేక్షణలో పట్టణం సరికొత్త రూపు సంతరించుకుంటోంది. ఈ నేపథ్యంలోనే, స్థానిక 11వ వార్డు కౌన్సిలర్ మొగిలి లక్ష్మి ప్రజావసరాలను గుర్తించి చేసిన సమయోచిత సూచనతో వార్డులో ఎన్నాళ్లుగానో ఉన్న చీకట్లను పారద్రోలుతూ 10 సరికొత్త అత్యాధునిక ఎల్.ఈ.డి లైట్లను ఏర్పాటు చేశారు. మౌలిక వసతుల కల్పన అంటే కేవలం నిధుల ఖర్చు మాత్రమే కాదు, అది ప్రజల జీవన ప్రమాణాలను పెంచే ఒక సామాజిక బాధ్యత అని నిరూపించిన ఈ కార్యక్రమంలో ఈశ్వర్, రాజేష్‌లతో పాటు విద్యుత్ విభాగం సిబ్బంది సదా, భాషా అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించారు. ప్రజాప్రతినిధులు–అధికారుల మధ్య ఉన్న ఇలాంటి సమన్వయమే ప్రజాస్వామ్యానికి అసలైన బలం. ఈ వెలుగుల పండుగలో స్థానిక ప్రజలైన రాజు, నగేష్, వెంకన్న, రాకేష్ తదితరులు భాగస్వాములై తమ సంతోషాన్ని వ్యక్తం చేయడం, నిజమైన అభివృద్ధికి ప్రజలు ఇచ్చే నీరాజనంగా నిలిచింది.

# పల్లెల ప్రగతికి 'కోరం' శ్రీకారం: రూ.1.77 కోట్లతో ఇల్లందులో అభివృద్ధి జోరు

❑ అభివృద్ధి బాటలో ఇల్లందు: పల్లెల ప్రగతికి 'కోరం' భరోసా

ఇల్లందు మే 21 (జన సంఘర్షణ)



పల్లె కదిలితేనే ప్రగతి పరిగెడుతుందనే నమ్మకంతో, ఇల్లందు నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఎమ్మెల్యే కోరం కనకయ్య చేపట్టిన విస్తృత పర్యటన గ్రామీణ ప్రాంతాల్లో సరికొత్త వెలుగులు నింపుతోంది. సుదిమళ్ళ, ఒడ్డుగూడెం, మామిడిగుండాల, రాఘుబోయినగూడెం గ్రామాల్లో ఏకంగా రూ.1.17 కోట్ల వ్యయంతో సిసి రోడ్లు, గ్రావెల్ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు, అలాగే మహిళా సాధికారతకు ప్రతీకగా రూ.30 లక్షలతో 'స్త్రీ శక్తి' భవన నిర్మాణ భూమిపూజ చేయడం కేవలం కాంక్రీట్ కట్టడాల నిర్మాణం మాత్రమే కాదు; ఇది పల్లె ప్రజల జీవన ప్రమాణాలను పెంచే ఒక సామాజిక విప్లవం. ముఖ్యంగా రైతాంగానికి పంట పొలాల రవాణా కష్టాలను తీర్చే గ్రావెల్ రోడ్ల నిర్మాణం, మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేక భవనాన్ని కేటాయించడం వంటి చర్యలు... ప్రజా ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితం కాకుండా, చేతల్లో ప్రగతిని చూపిస్తోందనడానికి నిదర్శనం. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ సాగిన ఈ పర్యటన, గ్రామీణ ఉపాధిని, ఆత్మగౌరవాన్ని పెంపొందిస్తూ... నిజమైన 'గ్రామ స్వరాజ్యం' వైపు ఇల్లందు అడుగులు వేస్తోందనే ఆశావహ దృక్పథాన్ని కలిగిస్తోంది.

# ఎండల తీవ్రతపై బీఆర్ఎస్ నేత పూదూరి లక్ష్మీనారాయణ అప్రమత్తత

ఇల్లందు మే 21 (జన సంఘర్షణ)



నిత్యం ప్రజా సమస్యలపై స్పందిస్తూ, ప్రజా క్షేమమే ధ్యేయంగా పనిచేసే బీఆర్ఎస్ పార్టీ ఇల్లందు మండల ప్రముఖ నాయకులు పూదూరి లక్ష్మీనారాయణ సామాజిక బాధ్యతతో కూడిన ఒక గొప్ప పిలుపునిచ్చారు. రోజురోజుకూ భానుడి భగభగలు రికార్డు స్థాయిలో పెరుగుతూ, ఉష్ణోగ్రతలు తీవ్రమవుతున్న నేపథ్యంలో... ప్రజలంతా అప్రమత్తంగా ఉంటూ స్వయం జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు. ముఖ్యంగా ఉదయం నుంచే ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటున్నందున అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం వేళల్లో ప్రజలు, ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు బయటకు రాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సమాజ ఆరోగ్య రక్షణను కాంక్షిస్తూ... బయటకు వెళ్లేటప్పుడు గొడుగు, టోపీ, తేలికపాటి దుస్తులు ధరించాలని, శరీరంలో నీటి శాతం తగ్గకుండా మజ్జిగ, కొబ్బరి నీళ్లు, పండ్ల రసాలు వంటి ప్రకృతిసిద్ధమైన చల్లని ఆహార పదార్థాలను నిరంతరం తీసుకోవడం ద్వారా వడదెబ్బ ముప్పు నుండి సురక్షితంగా బయటపడవచ్చని ఆయన వివరించారు. ఒకవేళ ఎవరికైనా నీరసం, వాంతులు, తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా తక్షణమే వైద్యులను సంప్రదించాలన్న పూదూరి లక్ష్మీనారాయణ ఈ సానుకూల స్పందన... కేవలం విజ్ఞప్తి మాత్రమే కాదు, ఇల్లందు మండల ప్రజల పట్ల, వారి ఆరోగ్యం పట్ల ఆయనకు ఉన్న అపారమైన ప్రేమాభిమానాలకు, బాధ్యతాయుతమైన నాయకత్వ శైలికి నిదర్శనంగా నిలుస్తోంది.

# పినపాక 'డిజిటల్' బాధ్యతల్లో ఉద్యమ కెరటం

❑ దిండిగాల రాజేందర్ నియామకంతో పార్టీలో నూతనోత్తేజం

ఇల్లందు మే 21 (జన సంఘర్షణ)



పార్టీ బలోపేతానికి నిబద్ధత కలిగిన నాయకత్వమే శ్రీరామరక్ష అనే సూత్రాన్ని పునరుద్ఘాటిస్తూ... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక శాసనసభ నియోజకవర్గ బీఆర్ఎస్ డిజిటల్ సభ్యత్వ నమోదు ఇంచార్జిగా తెలంగాణ ఉద్యమ అగ్రశ్రేణి నాయకుడు, బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు దిండిగాల రాజేందర్ నీ పార్టీ అధిష్ఠానం నియమించడం ఒక వ్యూహాత్మక, ఆహ్వానించదగ్గ పరిణామం. తొలితరం ఉద్యమకారుడిగా, ఉమ్మడి జిల్లాను విజయవంతంగా నడిపిన అనుభవజ్ఞుడిగా గుర్తింపు పొందిన దిండిగాల రాజేందర్ రాజకీయ చాతుర్యాన్ని, నిరంతర ప్రజాక్షేత్ర పోరాటాలను గుర్తించి... బీఆర్ఎస్ పార్టీ అధినేత, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ ఈ కీలక బాధ్యతలను అప్పగించడం వారి పట్ల ఉన్న నమ్మకానికి నిదర్శనం. ఆధునిక కాలంలో డిజిటల్ సభ్యత్వ నమోదు అనేది పార్టీ పునాదులను సంస్థాగతంగా మరింత బలోపేతం చేసే ఒక పవిత్రమైన ప్రక్రియ అని, ఇలాంటి బాధ్యతాయుతమైన పదవికి రాజేందర్ లాంటి సీనియర్, నమ్మకస్థుడైన నాయకుడిని ఎంపిక చేయడం పినపాక నియోజకవర్గ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నియామకం ద్వారా అటు సీనియర్లకు సముచిత గౌరవం దక్కడంతో పాటు, ఇటు ఉద్యమ కాలం నాటి విశ్వసనీయతకు పార్టీ ఎల్లప్పుడూ పెద్దపీట వేస్తుందనే ఒక సానుకూలమైన, ఆలోచింపజేసే సందేశాన్ని అధిష్ఠానం క్యాడర్‌కు పంపినట్లయింది.

జన సంఘర్షణ
శుక్రవారం
22 మే 2026

# పేదింటి ఆడబిడ్డలకు 'కల్యాణ లక్ష్మి' కొండంత అండ

ఇల్లందు మే 21 (జన సంఘర్షణ)

రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు, అప్పుల భారం వంటి సవాళ్లు ఒకవైపు వేధిస్తున్నప్పటికీ.. పేద ప్రజల ప్రాథమిక అవసరాలు, సామాజిక భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యతనివ్వడం నిజమైన సంక్షేమ రాజ్య లక్షణం. ఇల్లందు నియోజకవర్గం ముత్యాలపాడు రోడ్డు రైతు వేదికపై జరిగిన 'కల్యాణ లక్ష్మి' చెక్కుల పంపిణీ కార్యక్రమం కేవలం ఒక ప్రభుత్వ కార్యక్రమంలా కాకుండా, పేద తల్లిదండ్రుల గుండెలపై భారాన్ని దించిన ఒక ఉదాత్తమైన వేదికగా నిలిచింది. స్థానిక శాసనసభ్యులు కోరం కనకయ్య ముఖ్య అతిథిగా హాజరై, మండల పరిధిలోని 30 మంది లబ్ధిదారులకు రూ. 30,03,480 విలువ గల చెక్కులను పంపిణీ చేసిన తీరు, క్షేత్రస్థాయిలో అర్హులకు అందుతున్న ఫలాలను స్పష్టం చేస్తోంది.



**ఆడబిడ్డల పెళ్లిళ్లకు కొండంత ధీమా:**

ఎంతటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా ఆడబిడ్డ పెళ్లి తల్లిదండ్రులకు భారం కాకూడదనే సంకల్పం వెనుక ప్రభుత్వానికి ఉన్న సామాజిక బాధ్యత వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ.. రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్నప్పటికీ పేదల సంక్షేమాన్ని విస్మరించకుండా ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామని చెప్పడం గమనార్హం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, ఆచరణలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను సజావుగా అమలు చేస్తూ ప్రజా రంజక పాలనను అందిస్తున్నామని వారు పేర్కొన్నారు. సంక్షేమ పథకాల అసలు ఉద్దేశం లబ్ధిదారుల కళ్లల్లో ఆనందాన్ని చూడటమేనని ఈ కార్యక్రమం నిరూపించింది.

**సమిష్టి బాధ్యతతో సమున్నత ప్రగతి:**

ప్రభుత్వ ఆశయాలు క్షేత్రస్థాయికి చేరడంలో అధికారులు, ప్రజాప్రతినిధుల సమిష్టి కృషి ఎంతో కీలకమైనది. ఈ వేదికపై ఎంఆర్ఓ వీరభద్రం, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ , మండల అధ్యక్షులు లక్కినేని శ్యామ్, జిల్లా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఖాదర్ బాబు, ఆత్మ కమిటీ చైర్మన్ మంగీలాల్ తదితర ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు పాల్గొని లబ్ధిదారులను అభినందించడం వారిలో మరింత ఆత్మవిశ్వాసాన్ని నింపింది. సంక్షేమం అనేది ఓటు బ్యాంకు రాజకీయంగా కాకుండా, పేదరికంపై సాగించే ఒక నిరంతర పోరాటంగా భావించినప్పుడే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందనే ఆలోచనను ఈ కార్యక్రమం రేకెత్తించింది.

## రాజీవ్ గాంధీ స్ఫూర్తితో తెలంగాణలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ముందుకు తీసుకువెళ్లాలి

❑ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు

హైదరాబాద్/ మే 21/( జన సంఘర్షణ)

ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ స్ఫూర్తితో తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చెప్పారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం ఎదురుగా ఉన్న ఆ మహానేత విగ్రహానికి ముఖ్యమంత్రి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలను స్మరించుకున్నారు. 21వ శతాబ్దంలో దేశాన్ని కంప్యూటర్ యుగం వైపు నడిపించి ఒక దశ, దిశ చూపించిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీని గుర్తుచేశారు. సాంకేతిక యుగం వైపు దేశ యువతను సన్నద్ధం చేసిన నాయకుడని కొనియాడారు. మహాత్మగాంధీ, ఇందిరాగాంధీ లాంటి మహానాయకుల స్ఫూర్తితో పనిచేస్తూ రాజీవ్ గాంధీ దేశ సమగ్రత కోసం ప్రాణాలర్పించారని అన్నారు. టెలికాం, కంప్యూటర్ లాంటి ఆధునిక సాంకేతిక విప్లవం తేవడమే కాకుండా పరిపాలనలో మహిళలను భాగస్వామ్యం చేసినప్పుడే దేశం పురోభివృద్ధి సాధిస్తుందని భావించి స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్లు కల్పించారని పేర్కొన్నారు. లోక్‌సభ, శాసనసభల్లో మహిళా రిజర్వేషన్లకు సంబంధించి ఎలాంటి చిక్కుముడులు లేకుండా పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించి మరోసారి బిల్లును ప్రవేశపెట్టాలని ప్రధానమంత్రి ని కోరారు. తెలంగాణతో ఇందిరాగాంధీ కుటుంబానికి గొప్ప అనుబంధం ఉందని, ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు చేయడంలో సోనియా గాంధీ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, సలహాదారు వి హనుమంతరావు తో పాటు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





# ప్లే కార్డులతో రోడ్డుపై బైఠాయించిన జొన్న రైతులు!

❑ జొన్న కొనుగోళ్లపై 10 క్వింటాళ్ల జీవో రచ్చ! కామారెడ్డి జిల్లా రాంపూర్‌లో రోడ్డెక్కిన అన్నదాతలు

కామారెడ్డి జిల్లా రాంపూర్/మే21/( జన సంఘర్షణ)

జొన్న కొనుగోలు విషయంలో ప్రభుత్వం విధించిన 10 క్వింటాళ్ల పరిమితిని ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ రైతులు ఆందోళనకు దిగారు. పిట్లం మండలం రాంపూర్ గ్రామంలో రెండో రోజు కూడా రైతులు రహదారిపై బైఠాయించి నిరసన చేపట్టారు. జొన్న పంట కొనుగోలుపై ప్రభుత్వం విధించిన షరతులను వ్యతిరేకిస్తూ పిట్లం మండలం రాంపూర్ గ్రామ రైతులు బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. పిట్లం - బాన్సువాడ ప్రధాన రహదారిపై బైఠాయించిన రైతులు ప్లేకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ప్రతి ఎకరానికి 10 క్వింటాళ్లకు బదులుగా 20 క్వింటాళ్ల చొప్పున జొన్న కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు షరతులు విధించడం సబబు కాదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ జిల్లా, డివిజన్ స్థాయి అధికారులు వచ్చి జొన్న కొనుగోలు పై స్పష్టమైన హామీ ఇవ్వాలని లేని పక్షంలో హామీ ఇచ్చే వరకు తీవ్ర స్థాయిలో నిరసన కార్యక్రమం చేపట్టుతమని రైతులు పేర్కొన్నారు. నిరసన కార్యక్రమంతో రహదారిపై వాహనాలు నిలిచి పోయి పిట్లం, బాన్సువాడ మధ్య గంట పాటు రాకపోకలు నిలిచిపోయాయి. 10 క్వింటాళ్ల జీవోను రద్దు చేసి ఎలాంటి షరతులు లేకుండా జొన్న పంట మొత్తం కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. కార్యక్రమంలో రాంపూర్ మాజి సర్పంచ్ నారాయణ రెడ్డి, గ్యార అంజి, కిషన్ సంఘ్ నాయకులు రైతులు పాల్గొన్నారు.



## కరెంట్ షాక్‌కు గురై తడి హిప్పర్గాలో వ్యక్తి మృతి

కామారెడ్డి జిల్లా /మద్నూర్ : /మే 21/(జన సంఘర్షణ)

మద్నూర్ మండలంలోని తడి హిప్పర్గాలో కరెంట్ షాక్ గురై వ్యక్తి మృతి చెందాడు. ఎస్సై మోహన్ రెడ్డి తెలిపిన సమాచారం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. తడిహీపర్గా గ్రామంలోని నాగురావ్ తండ్రి లక్ష్మణ్ వయస్సు 50 సంవత్సరాలు కులం కురుమ గల మృతుడికి కరెంటు పని రావడం వలన గ్రామంలో ఉన్న లైన్మెన్ మహేష్‌కి సహాయంగా ఉంటూ గ్రామంలోని కరెంటు స్తంభాలు ఎక్కడం దిగడం చిన్న చిన్న కరెంటు సమస్యలు ఉంటే వెళ్లి చూస్తూ బాగు చేయడం లాంటివి చేస్తూ ఉండేవాడు. గురువారం ఉదయం 8: 30 గంటలకు ఆ గ్రామంలోని గ్రామపంచాయతీ దగ్గర ఉన్న ట్రాన్స్ఫార్మర్ దగ్గర ఉదయం నుండి కరెంట్ లేకపోవడం వల్ల ట్రాన్స్ఫార్మర్ దగ్గర ఉన్న కరెంటు స్తంభం పైకి ఎక్కి పనిచేస్తుండగా దాని పైననే ఉన్న 11 కెవి కరెంట్ లైన్కి తన కుడి చేతి తాకడం వల్ల కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మరణించినట్లు మృతుని కొడుకు బూరె దత్తు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మోహన్ రెడ్డి విలేకరులకు వివరించారు.



## అక్రమంగా ఆవులను తరలించకుండా నిఘా పెట్టండి..ఎస్సైకి వినతిపత్రం

మద్నూర్/మే21/(జన సంఘర్షణ)

నెలలో జరగబోయే బక్రీద్ పండుగను దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో గల దేవాలయాలకు చెందిన ఆవులను అక్రమంగా తరలించకుండా ప్రత్యేక నిఘా పెట్టాలని ఎస్సై మోహన్ రెడ్డికి వినత్పత్రాన్ని అందజేశారు. ముఖ్యంగా మద్నూర్ మండల కేంద్రంలో గోశాల కు చెందిన ఆవులు బాగా గ్రామంలో తిరుగుతుంటాయని వీటితో పాటు పలు గ్రామాల్లో దేవాలయాలకు వదిలిన ఆవులు గ్రామాల్లో ఉండే వాటిని బక్రీద్ పండుగ సందర్భంగా కొందరు అక్రమార్కులు ఆవుల పైన దృష్టి పెట్టి తరలించే ప్రయత్నం చేస్తారని అలా జరగకుండా ముందు జాగ్రత్తగా పోలీస్ శాఖ బక్రీద్ పండుగ పూర్తి అయ్యేవరకు దేవాలయాల గోవుల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎస్సైకి అందజేసిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మద్నూర్ లక్ష్మీ నారాయణ, గోశాల చైర్మన్ గాండ్ల సంజయ్, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు తెప్ప తుకారం, చిన్న ఎక్లార గ్రామ సర్పంచ్ మాధవరావు, పెద్ద షక్కర్గా గ్రామ పెద్దలు హనుమంతరావు, బిజెపి మండల మాజీ అధ్యక్షులు హనుమాన్లు, గ్రామపంచాయతీ వార్డ్ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.




## వేదశ్రీ మండల టెన్త్ టాపర్ సైకిల్ బహుమతిగా అందజేత

పోతంగల్ మండల/మే21)(జన సంఘర్షణ)



శుక్రవారం పోతంగల్ మండల కేంద్రంలో కుమ్మరి లాలయ్య కుమార్తె అయినటువంటి వేదశ్రీ మండల టెన్త్ టాపర్‌గా నిలిచిన సందర్భంగా కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నారై కోనేరు శశాంక్ చేతుల మీదుగా సైకిల్‌ను బహుమతిగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బృందం ప్రకాష్ పటేల్, సున్నం సాయిలు, వేముల నవీన్, ఆలపాటి హరికృష్ణ, కల్లూరి బజరంగ్, గ్రామ సర్పంచ్ కల్లూరి సంధ్య, పబ్బ శేఖర్, గంగం కిరణ్ సెట్, గోవూర్ రమేష్, ప్రధానోపాధ్యాయులు సాయిలు, ఉపాధ్యాయులు నాగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ కేంద్రంలో మండల టెన్త్ టాపర్‌గా నిలిచిన అమ్మాయి

❑ బైరిపోతగౌడ్ కుమారి బైరి భావన ఈ సందర్భంగా కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సైకిల్ ను బహుమతిగా అందజేయడం

బాన్సువాడ మండల/మే21/(జన సంఘర్షణ)



కోన బాన్సువాడ మండల జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ కేంద్రంలో మండల టెన్త్ టాపర్ గా నిలిచిన బైరిపోతగౌడ్ కుమారి బైరి భావన ఈ సందర్భంగా కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సైకిల్‌ను బహుమతిగా శుక్రవారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు విజయ్ కుమార్, ఉపాధ్యాయులు చంద్రమోహన్, పురుషోత్తమ్, ట్రస్ట్ బృందం కొనాల గంగారెడ్డి, తృప్తి శివప్రసాద్, చీకట్లో రాజు, వాజ్ పై, తోట శంకర్, ఏముల నవీన్, ఆలపాటి హరికృష్ణ, గోవురు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ట్యాంకర్ సాయంతో నీటి వసతిని కల్పించిన సర్పంచ్

జుక్కల్ బస్వాపూర్/ మే 21/( జన సంఘర్షణ)

జుక్కల్ మండలంలోని బస్వాపూర్ గ్రామంలో జిల్లాలు పూర్తిగా అడిగితే పోవడంతో నీటి సమస్య ఏర్పడిందని గ్రామ సర్పంచ్ రమణ సురేష్ గొండ అన్నారు. ఇట్టి విషయాన్ని గ్రామ సర్పంచ్ డిస్టిక్ గ్రామస్తులు తీసుకురావడంతో ప్రత్యేక సమావేశం నిర్వహించి గ్రామానికి నీరు సమస్య రాకుండా ఉండొచ్చుగా వాటర్ ట్యాంకర్ ద్వారా నీటిని అందించాలని నిర్ణయించడంతో గ్రామస్తులు వర్షం వ్యక్తం చేశారు. అనుకున్న తర్వాయి గురువారం నుండి గ్రామంలోని ప్రతి గల్లీ గల్లీకి నీటిని ట్యాంకర్ ద్వారా పంపిణీ చేయడం జరిగింది. ప్రతి ఒక్కరు గ్రామస్తులు నీటిని వృధా చేయకుండా అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని గ్రామస్తులకు సర్పంచ్ సూచించారు. గ్రామస్తులు ప్రతి ఒక్కరు నీటి వినియోగంలో మెలకువలు పాటించి గ్రామాన్ని నీటి సమస్య లేకుండా ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్, జిపి కార్యదర్శి, తదితరులు ఉన్నారు.



## ఉపాధిహామీ, పంచాయతీ కార్యదర్శులతో వారాంతపు సమీక్ష సమావేశం

కామారెడ్డి జుక్కల్/మే21/(జన సంఘర్షణ)

మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో జుక్కల్ ఎంపీడీవో శ్రీనివాస్ అధ్యక్షతన జిపి కార్యకర్తలు, బిజిఎస్ సిబ్బందితో వారం సమావేశం నిర్వహించడం జరిగిందని ఎంపీ ఓ రాముని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సమావేశంలో మాట్లాడుతూ.. గ్రామాలలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ అధికారులు ప్రతి ఒక్కరు గ్రామాలలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండడమే కాక ప్రజల సమస్యలు తమ వరకు రాకుండా అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా కార్యదర్శిలు, ఉపాధి సిబ్బంది నిర్దేశించి మాట్లాడుతూ గ్రామాలలో ఉపాధ్యామి కూలీల సంఖ్యను పెంచాలని అన్నారు. చేయూత పెన్షన్లు, నూతన పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, సిబిఎస్ పెన్షన్ అథేంటికేషన్, సెన్సెస్ సర్వేలు నిర్వహిస్తున్న అధికారులతో కలిసి గ్రామాలలో అభివృద్ధి పనులపై అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఉపయోగపడే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు. గ్రామాలలో నీటి సమస్య తలెత్తకుండా ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని గ్రామస్తులకు అవగాహన ఏర్పాటు చేయాలని అన్నారు. అదేవిధంగా గ్రామాల్లో పేరుకుపోయిన పన్నులను 100% వసూలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీ ఓ రాము, ఏపీవో తులసి రామ్, ఈసీ స్వామి దాస్, టెక్నికల్ అసిస్టెంట్లు, 30 గ్రామపంచాయతీలో కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## చండేగావ్ జిపి గ్రామంలో ఇందిరమ్మ గృహాలను పరిశీలించిన ఎంపీడీవో

కామారెడ్డి జుక్కల్/మే 21/(జన సంఘర్షణ)



జుక్కల్ మండలంలోని చెండేగావ్ గ్రామంలో ఇందిరమ్మ గృహ పథకంలో మంజూరైన లబ్ధిదారుల ఇంటి నిర్మాణాలను ఎంపిడిఓ శ్రీనివాస్ గురువారం స్థానిక సర్పంచ్ బ్రాండెడ్ వార్ లక్ష్మణ్‌తో కలిసి పరిశీలించారని జిపి కార్యదర్శి వికాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ఇందిరమ్మ గృహ పథకంలో గృహ నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారులు గృహాలు త్వరితగతిన నిర్మాణాలు చేపట్టి ప్రారంభోత్సవాలు చేసుకోవాలని సూచించారు. పూర్తి చేసుకున్న ఇంటి నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులకు వారి ఖాతాలో మూడు విడతలుగా డబ్బులు జమ చేయడం జరిగిందని అన్నారు. ఎవరికైనా డబ్బులు రాని వారి ఉంటే తెలియజేయాలని సూచించారు. అదేవిధంగా గ్రామం శివారులో ఉపాధి హామీ పథకంలో కూలీలు చేపడుతున్న కాలువ తవ్వకాల పనులను క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించారు. కూలీలకు పని సూచనలు చేశారు. ఉపాధి కూలీలు ఉదయం ఏడు గంటల లోపు పని ప్రదేశంలో ఉండాలని వారికి త్రాగునీరు, నీడ ఏర్పాటు చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్ కు ఆదేశించారు. గ్రామంలో సెన్సెస్ సర్వే నిర్వహిస్తున్న పనితీరును పరిశీలించారు. సెన్సెస్ సర్వీస్ చేస్తున్న అధికారులను ప్రతి ఒక్క అంశాలను పకడ్బందీగా నిజాయితీగా సర్వేలో పొందుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండేడ్ వార్ లక్ష్మణ్ తో పాటు ఉపసర్పంచ్, జిపి కార్యదర్శి వికాస్ రెడ్డి, సెన్సెస్ సర్వే చేస్తున్న అధికారులు, జిపి పాలకవర్గ సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన సరస్వతి నది అంత్య పుష్కరాలు..

భూపాలపల్లి జిల్లా/మే21 /(జన సంఘర్షణ)



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలోని త్రివేణి సంగమం వద్ద సరస్వతి నది అంత్య పుష్కరాలు ప్రారంభమయ్యాయి. గురువారం తెల్లవారు జామున 5:43 గంటలకు కంచి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి తొలి పుష్కర స్నానం ఆచరించి.. ఈ పుష్కరాలను ప్రారంభించారు.భూపాలపల్లి,మే 21: మహాదేవపూర్ మండలం.కాళేశ్వరంలోని త్రివేణి సంగమం వద్ద సరస్వతి నది అంత్య పుష్కరాలు ప్రారంభమయ్యాయి. గురువారం తెల్లవారుజామున 5:43 గంటలకు కంచి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి తొలి పుష్కర స్నానం ఆచరించి.. ఈ పుష్కరాలను ప్రారంభించారు. మంత్రులు శ్రీధర్ బాబు, కొండా సురేఖ, పలువురు ప్రజాప్రతినిధులతోపాటు ఉన్నతాధికారులు నదిలో పుణ్య స్నానం ఆచరించారు. భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



పొతంగల్ మండలంలో స్వర్గీయ భారత మాజీ ప్రధాని కీర్తిశేషులు భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న మండల స్థాయి నాయకులు సర్పంచులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, మరియు పార్టీ కార్యకర్తలు ఏఎంసీ చైర్మన్ హనుమంతు, మాజీ ఎంపీపీ పవర్, మాజీ ఎంపీటీసీ వీరేష్, మాజీ సర్పంచ్, విట్టల్, వర్ని శంకర్, ఏజజ్, ఖాన్, ఫిరోజ్, సాయిలు ధనరాజ్, మాణిక్, అప్ప, గంగాధర్, మాజీ, ఏఎంసీ చైర్మన్ గంగాధర్, దిలీప్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు, రైతులకు డ్వాక్రా మహిళల ఋణాల పథకం సమావేశం

ఏత్తోండ/మే 21/(జన సంఘర్షణ)



తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఏత్తోండ శాఖ ఆధ్వర్యంలో ఈ రోజు టాక్లి గ్రామంలో ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న, కూలీలకు, రైతులకు వ్యవసాయ రంగంపై ఉన్న ఋణాల గురించి, డ్వాక్రా మహిళల ఋణాల గురించి అలాగే బీమా పథకాల గురించి అవగాహన కార్యక్రమం బ్యాంకు మేనేజర్ భుపేంధర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టాక్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ మగరే పద్మావతి సాయికిరణ్, ఉప సర్పంచ్ కాంబ్లే సురేఖ జ్యోతిపాల్, క్యాషియర్ జాన్ ల్యాక్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గోన్నడం జరిగింది. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అసలే అవినీతి ఆరోపణలు.. ఆపై సర్కారు ఆదేశాల ఉల్లంఘన..

**◆ డిప్యూటీ కలెక్టర్ షర్మిలపై సస్పెన్షన్ వేటు!**

హైదరాబాద్ మహానగర/మే 21/(జన సంఘర్షణ)

బదిలీ ఆదేశాలు వచ్చి రెండు వారాలు అవుతున్నా.. షర్మిల ఉట్నూరులో విధులకు హాజరుకాలేదు. అత్యంత కీలకమైన ఎన్నికల - రెవెన్యూ విధులను నిర్లక్ష్యం చేయడం, ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించడాన్ని తీవ్రంగా పరిగణించిన సర్కారు ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ, బదిలీ అయిన స్థానంలో విధుల్లో చేరని హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ డిప్యూటీ కలెక్టర్ ఎం. షర్మిలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంది. ఆమెను సస్పెండ్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వ రెవెన్యూ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

పూర్తి వివరాల్లోకి వెళ్తే.....అవినీతి ఆరోపణల నేపథ్యంలో డిప్యూటీ కలెక్టర్ ఎం. షర్మిలను హెచ్ఎండీఏ నుంచి ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్‌గా బదిలీ చేస్తూ ఈ నెల 4వ తేదీన (జీఓ.ఆర్‌టీ.నెం. 240) ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉట్నూరు ఆర్‌డీఓ పదవిని 'ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్'గా కూడా ప్రభుత్వం గుర్తించింది. ప్రస్తుతం జిల్లాలో 'ప్రత్యేక ముమ్మర సవరణ' మ్యాపింగ్ ప్రక్రియ కొనసాగుతుండటంతో ఈ పోస్టింగ్ అత్యంత కీలకమైనదిగా మారింది.

**ఆదేశాల ఉల్లంఘన....**

అయితే, బదిలీ ఆదేశాలు వచ్చి రెండు వారాలు అవుతున్నా.. షర్మిల ఉట్నూరులో విధులకు హాజరుకాలేదు. అత్యంత కీలకమైన ఎన్నికల - రెవెన్యూ విధులను నిర్లక్ష్యం చేయడం, ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించడాన్ని తీవ్రంగా పరిగణించిన సర్కారు... టీసీఎస్(సీసీఏ) రూల్స్, 1991 లోని రూల్ 8 ప్రకారం ఆమెను తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఎం. షర్మిలను సస్పెన్షన్‌లో ఉంచుతున్నట్లు సర్కారు పేర్కొంది. సస్పెన్షన్ కాలంలో ముందస్తు అనుమతి లేకుండా ఆమెను హెడ్‌క్వార్టర్స్ వదిలి వెళ్లరాదని స్పష్టం చేసింది. నిబంధనల ప్రకారం సస్పెన్షన్ కాలంలో ఆమెకు జీవనభృతి



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Public Servants - Revenue Department - Smt. M.Sharmila,Deputy Collector, transferred and posted as RDO,Utnoor, which is designated as Electoral Registration Officer, Adilabad Dist.,- Not reported to duty - Placed under suspension under Rule 8 of TCS (CC&A) Rules, 1991 - Orders - Issued.

REVENUE (VIG.I) DEPARTMENT

G.O.Rt.No.266 Dated:19.05.2026.
Read:-
G.O.Rt.No.240,Rev(Ser.I)Dept.,Dated:04.05.2026.

ORDER:-

In the reference read above, orders were issued transfer and posting of certain officers in Revenue Department. Smt.M.Sharmila, Deputy Collector,HMDA,was transferred and posted as RDO,Utnoor, which is designated as Electoral Registration Officer Adilabad District . But she has not joined duty in the said post. This may be affected to Special Intensive Revision(SIR) mapping in the District.

2. Now therefore, the Government in exercise of the powers conferred under Rule 8 of TCS(CC&A) Rules, 1991 hereby place Smt.M.Sharmila, Deputy Collector, Deputation in HMDA, under suspension with immediate effect and She shall remain under suspension until further orders.

3. During the period this order remains in force, Smt.M.Sharmila, Deputy Collector, shall not leave the headquarters without obtaining the prior permission of the undersigned.

4. It is further ordered that during the period of suspension, Smt.M.Sharmila, Deputy Collector, shall be paid subsistence allowance as per rules in vogue.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

LOKESH KUMAR D.S
SECRETARY TO GOVERNMENT

To
Smt.M.Sharmila, Deputy Collector,HMDA
through the Chief Commissioner of Land Administration, TS, Hyderabad.
Copy to:-
The Chief Commissioner of Land Administration, Telangana State, Hyderabad. (with a request to serve the Suspension order to the mentioned officer and furnish dated acknowledgment to the Govt.)
The Chief Electoral Officer & E.O. Secretary, General Administration (Elections) Department.
The District Collector, Adilabad District.
The Revenue (Ser.I) Department.
SC/SF.

//FORWARDED :: BY ORDER//
SECTION OFFICER



చెల్లించబడుతుందని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ మేరకు ప్రభుత్వ కార్యదర్శి లోకేష్ కుమార్ డి.ఎస్. గవర్నర్ పేరిట అధికారిక ఉత్తర్వులు (జీఓ.ఆర్‌టీ.నెం.266) జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రతులను భూపరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ), రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి (సీఈఓ), ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్‌కు తదుపరి చర్యల నిమిత్తం పంపించారు.

# జగిత్యాల జిల్లాలో విషాదం.. కోనేరులో పడి ముగ్గురు చిన్నారులు మృతి

జగిత్యాల జిల్లాల/మే 21/(జన సంఘర్షణ)

జగిత్యాల జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆడుకుంటూ వెళ్లిన ముగ్గురు చిన్నారులు ప్రమాదవశాత్తు కోనేరులో పడి మృతి చెందారు. ఈ ఘటన మేడిపల్లి మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది.

**శివగంగ ఆలయ కొనేరులో......**

కొండాపూర్ గ్రామానికి చెందిన పలువురు భక్తులు శివగంగ ఆలయంలో బుధవారం మొక్కులు తీర్చుకోవడానికి వెళ్లారు. అయితే ఈ క్రమంలోనే మనవిత్ (10), మనస్విని (9), షర్విండ్ (7) అనే చిన్నారులు సమీపంలోని కోనేరు వద్దకు వెళ్లారు. కాగా.. ప్రమాదవశాత్తు అందులో పడిపోయారు. లోతు ఎక్కువగా ఉండడంతో నీటి నుంచి బయటకు రాలేక ఊపిరాడక ప్రాణాలు విడిచారు.





**ఆడుకుంటూ వెళ్లి........**

చిన్నారులు కోనేరులో పడిపోవడంతో స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో మేడిపల్లి పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికుల సాయంతో కోనేరులో గాలించగా.. చిన్నారుల మృతదేహాలు బయటపడ్డాయి. దీంతో చిన్నారుల తల్లిదండ్రులు, బంధువులు రోదనలు మిన్నంటాయి. ఒకేసారి ముగ్గురు చిన్నారులు మృతి చెందడంతో గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. కాగా.. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అక్కడ రోజుకు ఐదు ఎన్‌కౌంటర్లు కామన్.. నేరస్తుల గుండెల్లో వణుకుపుట్టించిన యోగి

ఉత్తర ప్రదేశ్/మే 21/(జన సంఘర్షణ)

యోగి ఆదిత్యనాథ్ పాలనలో ఉత్తరప్రదేశ్‌లో నేరాలు అదుపులోకి వస్తున్నాయి. చట్టం మాట వినని వారికి పోలీసులు తూటాలతో సమాధానమిస్తున్నారు. ఉత్తరప్రదేశ్, ముఖ్యమంత్రిగా యోగి ఆదిత్యనాథ్ 2017 మార్చిలో అధికారం చేపట్టారు. ఆయన 'జీరో టాలరెన్స్'కు ప్రాధాన్యత ఇచ్చారు. నేర సామ్రాజ్యానికి అడ్డాగా మారిన యూపీని మార్చేందుకు కఠినంగా వ్యవహరించారు. సీఎం ఇచ్చిన స్వేచ్ఛతో పోలీసులు విజృంభించారు. చట్టాలకు విలువ ఇవ్వని కరడుగట్టిన నేరగాళ్లకు తూటాలతో బదులివ్వడం ప్రారంభించారు.

**తొమ్మిదేళ్లలో 17 వేల ఎన్‌కౌంటర్లు.....**

యోగి ఆదిత్యనాథ్ , సీఎం అయ్యాక ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో పోలీసు ఎన్‌కౌంటర్లు భారీగా పెరిగాయి.



అధికారిక డేటా ప్రకారం 2017 నుంచి 2026 ప్రారంభం వరకు 17,043 ఎన్‌కౌంటర్ ఆపరేషన్లు జరిగాయి. ఇందులో సుమారు 289 మంది నేరస్తులు మరణించారు. ఒక్క 2025 సంవత్సరంలోనే 48 మంది ఎన్‌కౌంటర్లలో చనిపోయారు. ఆయా ఎన్‌కౌంటర్‌లలో 11 వేల మందికిపైగా గాయపడ్డారు. 34 వేల మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇక చావు భయంతో స్వచ్ఛందంగా లొంగిపోయిన నేరస్తుల సంఖ్య వేలల్లో ఉంటుంది. మీరట్, వారణాసి, బరేలీ జోన్లలో ఎన్‌కౌంటర్లు ఎక్కువగా జరిగినట్లు రికార్డులు చెబుతున్నాయి.

**పోలీసుల వీరమరణం..**

నేరాలను అదుపు చేసేందుకు యూపీలో జరుగుతున్న ఎన్‌కౌంటర్లలో పోలీసులు సైతం మృత్యువాతపడ్డారు. ఈ తొమ్మిదేళ్లలో 18 మంది పోలీసులు వీరమరణం పొందారు. 1,852 మంది పోలీస్ సిబ్బంది గాయపడ్డారని నివేదికలు చెబుతున్నాయి.

# బాలికపై లైంగిక దాడి.. నిందితుడికి 20 ఏళ్ల జైలు

**◆ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడికి 20 ఏళ్ల జైలుశిక్షతో పాటు రూ.లక్ష జరిమానా విధిస్తూ కామారెడ్డి జిల్లా ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక కోర్టు తీర్పునిచ్చింది.**

కామారెడ్డి /మే 21/(జన సంఘర్షణ)

పెళ్లి చేసుకుంటానని నమ్మించి బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడికి 20 ఏళ్ల జైలుశిక్షతో పాటు రూ.లక్ష జరిమానా విధిస్తూ కామారెడ్డి, జిల్లా ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక కోర్టు తీర్పునిచ్చింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి సీహెచ్ వీఆర్ఆర్ వరప్రసాద్ గురువారం వివరాలు వెల్లడించారు.

**మాయమాటలు చెప్పి......**

తాడ్వాయి, మండలానికి చెందిన పదో తరగతి విద్యార్థిని 2022 ఆగస్టు 5న స్కూల్‌కు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆమె తల్లి తాడ్వాయి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. తాడ్వాయి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ మహమ్మద్ అబ్దుల్ రహీం బాలికను పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి నమ్మించాడు. బాలిక తాను మైనర్ అని పలుమార్లు చెప్పినా వినకుండా, ఆ రోజు కామారెడ్డి రైల్వే స్టేషన్‌కు ,తీసుకెళ్లి అక్కడి నుంచి ఢిల్లీకి తరలించి లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు



మేరకు కేసును సీరియస్‌గా తీసుకున్న పోలీసులు సమగ్ర దర్యాప్తు చేపట్టి ఢిల్లీలో బాలికను గుర్తించి రక్షించారు. బాలిక వాంగ్మూలం ఆధారంగా నిందితుడిపై పోక్సో కేసు, నమోదు చేసి అరెస్ట్ చేశారు. అనంతరం సాక్ష్యాధారాలు సేకరించి కోర్టులో దాఖలు చేశారు. సాక్ష్యాధారాలు, వైద్య నివేదికలను పరిశీలించిన న్యాయమూర్తి నిందితుడికి 20 ఏళ్ల శిక్ష ఖరారు చేశారు. ఈ కేసులో దర్యాప్తు చేపట్టి నిందితునికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ సిబ్బందిని ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక



# సిద్దిపేటలో షాకింగ్ ఘటన.. బీర్ బాటిల్‌లో కండోమ్ ప్యాకెట్

సిద్దిపేట జిల్ల/మే 21/(జన సంఘర్షణ)

సిద్దిపేట జిల్లాలో షాకింగ్? ఘటన వెలుగులోకి వచ్చింది. సీల్ చేసిన బీర్ బాటిల్‌లో కండోమ్ ప్యాకెట్ కనిపించడంతో వినియోగదారు ఆందోళనకు గురయ్యాడు. సాధారణంగా బీర్ బాటిళ్లలో పురుగులు, ఇతర వస్తువులు కనిపించిన ఘటనల గురించి అప్పుడప్పుడు వార్తలు వస్తుంటాయి. అయితే ఈసారి ఏకంగా సీల్ చేసిన బీరు బాటిల్‌లో కండోమ్ ప్యాకెట్ కనిపించడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనతో బీరు వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట భూంపల్లిలోని వైన్ షాపు నుంచి ఓ వ్యక్తి కింగ్‌ఫిషర్ లైట్ బీర్లను కొనుగోలు చేశాడు. ఇంటికి వెళ్లిన తర్వాత కొన్ని బాటిళ్లు వినియోగించిన అతడు, ఇంకా సీల్ తీయని మరో బాటిల్‌ను పరిశీలించే సమయంలో అందులో అనుమానాస్పద వస్తువు కనిపించినట్లు గుర్తించాడు.

**బాటిల్‌లో కండోమ్ ప్యాకెట్.......**

మరింత దగ్గరగా పరిశీలించగా, బాటిల్ లోపల కండోమ్ ప్యాకెట్ ఉన్నట్లు కనిపించడంతో అతడు షాక్‌కు గురయ్యాడు. వెంటనే ఆ బాటిల్‌ను తీసుకుని తిరిగి వైన్ షాపునకు వెళ్లి సిబ్బందిని ప్రశ్నించాడు. అయితే అక్కడి సిబ్బంది నిర్లక్ష్యంగా స్పందించినట్లు సమాచారం. దీంతో బాధితుడు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్న బాధితుడు వెంటనే స్థానిక ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు అందుకున్న అధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు. బాటిల్ తయారీ సమయంలో ఏవైనా లోపాలు జరిగాయా? లేక ఎవరైనా కావాలనే ఇలాంటి చర్యకు పాల్పడ్డారా? అనే కోణాల్లో అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

**నిజంగా తయారీ లోపమా......**

ఇక ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్



మీడియాలో, వైరల్ కావడంతో పెద్ద ఎత్తున చర్చ మొదలైంది. వినియోగదారుల భద్రత, నాణ్యత ప్రమాణాలపై పలువురు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ఉత్పత్తుల తయారీలో మరింత కఠినమైన నాణ్యత తనిఖీలు అవసరమని వినియోగదారులు అభిప్రాయపడుతున్నారు. అయితే దర్యాప్తు పూర్తయ్యాకే అసలు కారణాలపై స్పష్టత రానుంది. ఈ ఘటన వెనుక నిజంగా తయారీ లోపమా, లేక మరేదైనా కారణమా అనే అంశంపై అధికారులు పూర్తి వివరాలు సేకరిస్తున్నారు.

# పెళ్లి ఊరేగింపులో విషాదం: డీజే హోరుకు కుప్పకూలిన యువకుడు.. మెదడులో రక్తస్రావం!

ఖమ్మం: /మే21/(జన సంఘర్షణ)

విపరీతమైన శబ్దాలు చేసే డీజే సౌండ్ వ్యవస్థలు పండుగలు, వేడుకల్లో సంతోషాన్ని ఇవ్వాల్సింది పోయి ప్రాణాలకే ముప్పుగా మారుతున్నాయి. తాజాగా ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలోని నారాయణపురం గ్రామంలో జరిగిన ఒక ఘటన స్థానికంగా కలకలం రేపింది. అధిక శబ్దాల కారణంగా ఒక యువకుడు తీవ్ర అస్వస్థతకు గురై ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నాడు. అసలేం జరిగింది? నారాయణపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో జరిగిన ఒక వివాహ వేడుకకు సదరు యువకుడు హాజరయ్యాడు. ఊరేగింపులో భాగంగా ఏర్పాటు చేసిన భారీ డీజే స్పీకర్ల నుండి వస్తున్న హై-డెసిబెల్ శబ్దాలకు, బేస్ హోరుకు యువకులు ఉత్సాహంగా డ్యాన్స్ చేశారు. అయితే, ఆ శబ్ద తీవ్రతకు ఆ యువకుడి శరీరం సహకరించలేదు. డ్యాన్స్ చేస్తున్న సమయంలోనే ఒక్కసారిగా తల పట్టుకుని కిందపడి అపస్మారక స్థితిలోకి వెళ్ళిపోయాడు.

**వైద్య పరీక్షల్లో షాకింగ్ నిజాలు**

కుటుంబ సభ్యులు వెంటనే అతడిని స్థానిక ఆసుపత్రికి తరలించగా, వైద్యులు అతడికి ఈఈజీ, స్కానింగ్ నిర్వహించారు. ఈ పరీక్షల్లో వైద్యులు షాకింగ్ విషయాలను గుర్తించారు.

**మెదడుపై ప్రభావం:**

డీజే బాక్సుల నుండి వచ్చిన అత్యధిక శబ్ద ఒత్తిడి వల్ల మెదడులోని సున్నితమైన రక్తనాళాలు చిట్లిపోయాయి.

రక్తస్రావం: దీనివల్ల మెదడులో రక్తం గడ్డకట్టినట్లు వైద్యులు నిర్ధారించారు. ప్రస్తుతం యువకుడి పరిస్థితి విషమంగా ఉండటంతో, మెరుగైన చికిత్స కోసం అతడిని హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి



తరలించారు.

**వైద్యుల హెచ్చరిక**

ఈ సంఘటన పట్ల వైద్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విపరీతమైన శబ్దాలు కేవలం వినికిడి లోపానికి మాత్రమే కాకుండా, ప్రాణాపాయానికి కూడా దారితీస్తాయని హెచ్చరిస్తున్నారు. పండుగలు, వేడుకల పేరుతో నిబంధనలకు విరుద్ధంగా, అనుమతి లేని శబ్దాలతో డీజేలను ఏర్పాటు చేసే వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అతి ఉత్సాహం ప్రాణాల మీదకు తెస్తుందని, వేడుకల పేరుతో ఆరోగ్యాన్ని పణంగా పెట్టవద్దని నిపుణులు సూచిస్తున్నారు.

# అన్నదాత ఆక్రందన: కొనుగోలు కేంద్రాల్లో జాప్యంపై ఇల్లందులో బీజేపీ సమరశంఖం

- **రైతు కన్నీరు తుడవాలి: ధాన్యపు రాశుల వెనుక దాగిన ఆవేదన, పరిష్కారంపైనే ఆశలు**

ఇల్లందు మే 21 (జన సంఘర్షణ)

రాష్ట్రవ్యాప్తంగా వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న అస్తవ్యస్త పరిస్థితులు, మౌలిక వసతుల లేమిపై ఇల్లందు వేదికగా నిరసన జ్వాలలు ఎగిసిపడ్డాయి. రైతాంగం ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఇల్లందు బీజేపీ పట్టణ, మండల కమిటీల ఆధ్వర్యంలో గురువారం స్థానిక తహసీల్దార్‌కు ఒక సమగ్ర మెమొరాండం అందజేశారు. క్షేత్రస్థాయిలో అన్నదాత పడుతున్న అగచాట్లను ప్రభుత్వ యంత్రాంగానికి కళ్లకు కట్టేలా వివరించిన ఈ కార్యక్రమం, ప్రస్తుత వ్యవసాయ సంక్షోభ తీవ్రతకు అద్దం పడుతోంది. ధాన్యం మార్కెట్‌కు వచ్చి రోజులవుతున్నా కొనుగోళ్లు సాగకపోవడంపై సీనియర్ నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రాల్లో కనీస అవసరాలైన కాంటాలు, గన్నీ బ్యాగులు, హమాలీలు, రవాణాకు సరిపడా లారీలు అందుబాటులో లేకపోవడం వల్ల రైతులు రాత్రింబవళ్లు రోడ్లపైనే జాగారం చేయాల్సి వస్తోందని మండిపడ్డారు. పసిడి



పంటను చేతికి తెచ్చుకున్న రైతు, దాన్ని అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు చేయడం వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపుతోందని నేతలు ధ్వజమెత్తారు. మరోవైపు, సంక్షోభంలో ఉన్న రైతును మరింత కుంగదీస్తున్న దళారీల దోపిడీపై బీజేపీ నాయకత్వం తీవ్రంగా స్పందించింది. "తరుగు, తేమ" అనే సాకుల పేరుతో రైతుల కష్టార్జితంలో భారీగా కోతలు విధిస్తూ, ప్రైవేట్ శక్తులకు లాభం చేకూర్చేలా కొందరు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్న దళారులు, అవినీతి అధికారులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, రైతులకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని స్పష్టం చేశారు. అకాల వర్షాల ముప్పు పొంచి ఉన్న ప్రస్తుత తరుణంలో, ధాన్యం కొనుగోళ్లను యుద్ధప్రాతిపదికన వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు ప్రక్రియ పూర్తయిన వెంటనే ఎలాంటి జాప్యం లేకుండా నేరుగా రైతుల ఖాతాల్లోనే నగదు జమ చేయాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికైనా మొండివైఖరి వీడి సానుకూలంగా స్పందించాలని, లేనిపక్షంలో రైతుల పక్షాన నిలబడి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు, పోరాటాలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ బాధ్యతాయుతమైన ప్రజాపోరాట కార్యక్రమంలో ఇల్లందు పట్టణ అధ్యక్షురాలు సుచిత్ర పాసి, మండల అధ్యక్షులు బట్టు రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు బాలగాని గోపిక్రిష్ణ, రాష్ట్ర సీనియర్ నాయకులు మావునూరి మాధవ్ పాల్గొన్నారు. వారితో పాటు నాయకులు రాజకుమార్ పాసి, శివకుమార్ కండెల్వాల్, సుమలత, శ్రీకాంత్ పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు, స్థానిక రైతులు పాల్గొని తమ నిరసనను బలంగా వినిపించారు.

# బాలికను మనువాడిన ఖాకీ.. చట్టాన్ని రక్షించాల్సిన చేతులే.. భక్షించాయా?

యాదగిరిగుట్ట/మే 21/(జన సంఘర్షణ)

వేలాది మందికి ఆదర్శంగా నిలవాల్సిన ఒక కానిస్టేబుల్.. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని, మైనర్ బాలిక జీవితాన్ని బుగ్గిపాలు చేసిన ఘోర ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది

చట్టాన్ని రక్షించాల్సింది ఎవరు? సమాజంలో అన్యాయం జరిగితే అడ్డుకోవాల్సింది ఎవరు? కచ్చితంగా పోలీస్ శాఖే...కానీ, వేలాది మందికి ఆదర్శంగా నిలవాల్సిన ఒక కానిస్టేబుల్.. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని, మైనర్ బాలిక జీవితాన్ని బుగ్గిపాలు చేసిన ఘోర ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

**కంచె చేను మేసిన చందంగా.....**

యాదాద్రిగుట్ట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న నాయని అనిల్ కుమార్, బాధ్యతగల ప్రభుత్వ ఉద్యోగి అనే విషయాన్ని పూర్తిగా మర్చిపోయారు. ఈ నెల 9వ తేదీన అనంతగిరి మండలానికి చెందిన ఒక మైనర్ బాలికను ఆయన వివాహం చేసుకున్నారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, సమాజానికి అవగాహన కల్పించాల్సిన స్థానంలో ఉన్న ఒక పోలీసు అధికారే ఈ ఘతుకానికి ఒడిగట్టడం తీవ్ర కలకలం రేపుతోంది.

**ఐసీడీఎస్ అధికారుల చొరవ...**

ఈ బాల్య వివాహం గురించి సమాచారం అందుకున్న ఐసీడీఎస్ అధికారులు తక్షణమే స్పందించారు. బాలిక మైనర్ అని నిర్ధారించుకున్న అనంతరం, వారు హుజూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన హుజూర్‌నగర్ పోలీసులు సదరు కానిస్టేబుల్ నాయని అనిల్ కుమార్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

**శాంతిభద్రతల రక్షకులా? భక్షకులా?....**

సమాజంలో బాల్య వివాహాల నిర్మూలన కోసం ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాయి. అలాంటిది చట్టంపై పూర్తి అవగాహన ఉండాల్సిన ఒక కానిస్టేబుల్ ఇలాంటి పనికి పూనుకోవడం సిగ్గుచేటని విమర్శలు వెలువడుతున్నాయి. సదరు కానిస్టేబుల్‌పై కేవలం కేసు నమోదు చేయడమే సరిపోదు. ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండి, సమాజానికి తప్పుడు సందేశం ఇచ్చినందుకు గాను ఆయనపై తక్షణమే శాఖాపరమైన కఠిన చర్యలు (సస్పెన్షన్ లేదా డిస్మిస్) తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందనే డిమాండ్? వ్యక్తం అవుతోంది. ఒక మైనర్ బాలికకు పెళ్లి



జరుగుతుంటే ఆ కుటుంబ పెద్దలు, సమాజం ఏం చేస్తున్నట్లు? పెళ్లి జరిపించిన పెద్దలపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటేనే భవిష్యత్తులో ఇలాంటి తప్పులు పునరావృతం కావనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. చట్టాన్ని కాపాడాల్సిన ఖాకీలే ఇలాంటి అరాచకాలకు పాల్పడితే సామాన్య ప్రజలకు వ్యవస్థపై నమ్మకం ఎలా ఉంటుంది? ఉన్నతాధికారులు స్పందించి ఈ కేసులో నిందితుడైన కానిస్టేబుల్‌కు కఠినమైన శిక్ష పడేలా చూడాలని, తద్వారా సమాజానికి ఒక బలమైన హెచ్చరిక ఇవ్వాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# మామ అత్త కేసులో అల్లుడికి పదేళ్లు జైలు శిక్ష

నవీపేట్ (వీ)/మే 21/(జన సంఘర్షణ)



నిజామాబాద్ జిల్లా నవీపేట్ (వీ) అనంతగిరిలో మామను హత్య చేసిన అల్లుడికి రాకేష్‌కు పదేళ్ల జైలు శిక్ష విధిస్తూ నాల్గవ అదనపు జిల్లా ఢ స్పెషల్ జడ్జి దుర్గాప్రసాద్ గురువారం తీర్పు వెలువరించారు. గ్రామానికి బిలమాసింగ్ తన కుమార్తె, అల్లుడు రాకేష్ తో కలిసి కూలి పనులు చేస్తూ, జీవనం సాగించేవారు. కుటుంబ కలహాల కారణంగా గత సంవత్సరం ఎప్పుడు 27న మామపై ఇటుక రాయితో దాడి చేసి హత్య చేసినట్టునేరం రుజువు అయింది.

# నిజామాబాద్ జిల్లా ట్రాంజెండర్స్‌పై సర్పంచులు, ట్రాన్స్ జెండర్స్‌తో కలెక్టర్ సమీక్ష

నిజామాబాద్/మే 21/(జన సంఘర్షణ)





ట్రాన్స్ జెండర్స్‌ను గ్రామాలలో నిషేధంపై కలెక్టరేట్లో సర్పంచులు ట్రాన్స్ జెండర్స్‌తో గురువారం కలెక్టరేట్‌లో సమీకరణ సమీక్ష నిర్వహించారు. వివాహాది శుభకార్యాలు, గృహప్రవేశాలు, వ్యాపార ప్రారంభోత్సవాలు వంటి సమయం లో ట్రాన్స్ జెండర్లు గ్రామాల్లోకి వచ్చి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని, సర్పంచులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ బహిష్కరణ నిర్ణయాల వాళ్ల తాము గ్రామంలోకి వెళ్లలేకపోతున్నామని ట్రాన్స్ జెండర్స్ వివరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సర్పంచులు, ట్రాన్స్ జెండర్స్, తీర్మాన్ని ఎత్తివేస్తున్నామని పేర్కొన్నారు.

# మామిడిగుండాల ప్రగతి బాట: రూ. 6 లక్షల గ్రావెల్ రోడ్డు ప్రారంభం

- **నిధుల వరదకై ఎమ్మెల్యేకు వినతి**

ఇల్లందు మే 21 (జన సంఘర్షణ)



మామిడిగుండాల గ్రామపంచాయతీ పరిధిలో నేడు (మే 21, 2026) ప్రగతి ప్రస్థానంలో మరొక ముందడుగు పడింది. సువర్ణపురం గ్రామంలో ఆరు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన గ్రావెల్ రోడ్డు పనులకు స్థానిక శాసనసభ్యులు కోరం కనకయ్య కొబ్బరికాయ కొట్టి ఘనంగా శంకుస్థాపన చేశారు. అదేవిధంగా మేడికుంట గ్రామంలో ప్రజల దశాబ్దాల కలలైన పలు సిసి రోడ్ల నిర్మాణ పనులను కూడా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ ఎట్టి రమణ ఎమ్మెల్యేకి నుదుట తిలకం దిద్ది, శాలువాతో ఘనంగా సత్కరించి గ్రామస్తుల తరఫున కృతజ్ఞతలు చాటుకున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో నడిస్తే గ్రామాలు ఎలా ప్రగతి పథంలో పయనిస్తాయో ఈ కార్యక్రమం నిరూపించింది.

## ఐకెపి కేంద్రంలో రైతులు, హమాలీలకు ఉపసర్పంచ్ అండ

- **మానవత్వానికి మారుపేరు :ఎండమావుల్లో 'శ్రీనివాస' చల్లదనం..**

ఇల్లందు మే 21 (జన సంఘర్షణ)



తీవ్రమైన ఎండలు, వడగాల్పులతో నిప్పుల కొలిమిలా మారిన ప్రస్తుత పరిస్థితుల్లో, కోటగడ్డ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద మానవత్వం పరిమళించింది. కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి వచ్చిన అన్నదాతలు, రాత్రింబవళ్లు శ్రమిస్తున్న హమాలీ కార్మికుల దాహార్తిని తీరుస్తూ కోటగడ్డ ఉపసర్పంచ్ మేడ శ్రీనివాస్ గారు స్వచ్ఛమైన, చల్లని తాగునీటిని పంపిణీ చేసి పెద్ద దిక్కుగా నిలిచారు. కేవలం పదవులకే పరిమితం కాకుండా, ప్రజా సంక్షేమమే పరమావధిగా ఆయన తీసుకున్న ఈ నిర్ణయం అటు రైతాంగంలో, ఇటు కార్మికుల్లో కొండంత ధైర్యాన్ని నింపింది."కష్టాల్లో ఉన్నవారికి సాయం చేయడమే నిజమైన రాజకీయం" అని నిరూపిస్తూ, రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి మరిన్ని ప్రజాసేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని మేడ శ్రీనివాస్ ప్రకటించడం ఆయన నిబద్ధతకు అద్దం పడుతోంది. ఎండ తీవ్రతకు వడదెబ్బ తగలకుండా ముందస్తుగా స్పందించి, మౌలిక వసతి కల్పించిన ఉపసర్పంచ్ చొరవపై ఐకెపి నిర్వాహకులు, స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు ఇలాంటి బాధ్యతాయుతమైన పాత్ర పోషిస్తే, ఏ సంక్షోభమైనా సులువుగా సమసిపోతుందని ఈ ఘటన మరొక్కసారి నిరూపించింది.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక



## ప్రజా పాలనలో భాగంగా చిట్యాల లో బాలికలకు ఉచిత వైద్య శిబిరం:




**చిట్యాల, మే 21 :**

ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" (99 రోజుల కార్యాచరణ ప్రణాళిక) లో భాగంగా గురువారం చిట్యాల పురపాలక సంఘం పరిధిలో కౌమార బాలికలకు ప్రత్యేక హెల్త్ స్క్రీనింగ్ క్యాంపును నిర్వహించారు. మెప్మా పీడీ ఆదేశాల మేరకు, చిట్యాల మున్సిపల్ కమిషనర్ గురులింగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పురపాలక సంఘ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ మరియు కౌన్సిలర్లు పాల్గొని, కౌమార దశలో ఉన్న బాలికలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఇలాంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ క్యాంపులో వైద్యులు బాలికలకు అవసరమైన ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను అందజేశారు. అలాగే రక్తహీనత నివారణ, పౌష్టికాహార ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెప్మా టీఎంసీ ఏఎన్‌ఎంలు, మెప్మా సిబ్బంది మరియు పట్టణ పరిధిలోని కౌమార బాలికలు పాల్గొన్నారు.

## ఆర్జీ-1 లో ఘనంగా ముగిసిన సింగరేణి వేసవి క్రీడా శిక్షణా శిబిరం

:- క్రీడాకారులకు టీ-షర్టులు పంపిణీ చేసిన జీఎం డి.లలిత్ కుమార్

:- సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండి, క్రీడల్లో రాణించాలి జీఎం పిలుపు





**రామగుండం,మే 21 :-**

వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ రామగుండం ఏరియా-1 అద్వర్యంలో సింగరేణి ఉద్యోగుల,మాజీ ఉద్యోగుల పిల్లలకు మరియు పరిసర ప్రభావిత ప్రాంతాల బాలబాలికలకు స్థానిక జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నెల రోజులుగా నిర్వహిస్తున్న వేసవి ఉచిత క్రీడా శిక్షణా శిబిరం (సమ్మర్ క్యాంప్ ) ముగింపు వేడుకలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ ముగింపు కార్యక్రమానికి ఆర్జీ-1 ఏరియా జనరల్ మేనేజర్,వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి.లలిత్ కుమార్ మరియు సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ విశిష్ట అతిథిగా మడ్డి ఎల్లయ్య ముఖ్య అతితులుగా హాజరయ్యారు. శిక్షణా శిబిరాన్ని విజయవంతం గా పూర్తి చేసుకున్న క్రీడాకారులందరికీ జీఎం ఈ సందర్భంగా ఉచితంగా టీ-షర్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీఎం డి.లలిత్ కుమార్ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో బాలబాలికల కోసం నిర్వహించిన ఈ నెల రోజుల క్రీడా శిక్షణ వారి మానసిక పరిపక్వతకు,శారీరక ఎదుగుదలకు ఎంతగానో తోడ్పడుతుందని తెలిపారు. క్రీడల ద్వారా జీవితంలో ఏదైనా సాధించాలనే తపన,పట్టుదల, పోటీ తత్వం,గెలుపొందాలనే దీక్షతో పాటు ముఖ్యంగా క్రమశిక్షణ అలవడుతుందని పేర్కొన్నారు. గతంలో వేసవి సెలవుల్లో పిల్లలు వివిధ ఊర్లకు వెళ్తూ,కొత్త విషయాలు నేర్చుకుంటూ సరదాగా గడిపేవారని,కానీ నేటి డిజిటల్ యుగంలో సెల్‌ఫోన్‌లు,టీవీలకే పరిమితం కావడం వల్ల క్రీడలపై ఆసక్తి తగ్గి,తమ విలువైన బాల్యాన్ని కోల్పోతున్నారని. ఎదిగే పిల్లలు తమ సమయాన్ని క్రీడలపై కేటాయించడం వల్ల,అవి వారి భావి భారత జీవితానికి ఎంతో చక్కని పునాదిగా మారుతాయని తెలిపారు. ఈ వేసవి శిక్షణా శిబిరంలో ఫుట్‌బాల్,వాలీబాల్,అథ్లెటిక్స్, బాస్కెట్‌బాల్,స్విమ్మింగ్, బాక్సింగ్,కరాటే వంటి క్రీడలలో అనుభవజ్ఞులైన కోచ్‌ల (శిక్షకుల) చేత పిల్లలకు అత్యంత ప్రతిభావంతంగా శిక్షణ ఇప్పించడం జరిగిందని జీఎం వివరించారు. శిక్షణను పూర్తి చేసుకున్న పిల్లలు భవిష్యత్తులో ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ ముగింపు వేడుకల కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,ఏఐటీయూసీ (ఏఐటీయూసీ ) డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య,సేవా జాయింట్ సెక్రటరీ పెరుమాళ్ళ రజిత,సీనియర్ పీఓ హనుమంతరావు,వీరారెడ్డి , స్పోర్ట్స్ సూపర్‌వైజర్ శ్రీ హెచ్. రమేష్,స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ సామల సత్యనారాయణ,నీరజ వివిధ క్రీడల కోచ్‌లు మొండయ్య,షబానా,వెంకటేష్, రవితేజ,అనిల్ కుమార్,బాక్సింగ్ నవీన్,వ్యాయామ ఉపాధ్యాయులు మరియు పెద్ద సంఖ్యలో బాలబాలికలు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యూరియా సరఫరా,ధాన్యం రవాణాపై సమీక్ష



**రామగుండం,మే 21 :-**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి రైల్వే స్టేషన్‌లో యూరియా బస్తాల అన్‌లోడింగ్ ప్రాంతాన్ని పెద్దపల్లి డిసిపి బి.రామ్ రెడ్డి సందర్శించి అక్కడి పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో పాటు హమాలీలతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని పరిష్కార చర్యలపై చర్చించారు. ప్రస్తుతం వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం రవాణా కోసం అధిక సంఖ్యలో లారీలను వినియోగిస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నుంచి సరఫరా అవుతున్న యూరియా ఎరువుల రవాణాకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని రెవెన్యూ,వ్యవసాయ శాఖ తదితర ప్రభుత్వ శాఖల అధికారులతో పాటు పెద్దపల్లి, రామగుండం, మంచిర్యాల, కరీంనగర్ ప్రాంతాలకు చెందిన లారీ అసోసియేషన్ ప్రతినిధులతో డిసిపి మాట్లాడారు. వరి,మొక్కజొన్న రవాణా ఎటువంటి ఆటంకం లేకుండా కొనసాగడంతో పాటు రైతులకు అవసరమైన యూరియా సర ఫరా కూడా నిలిచిపోకుండా సమన్వయంతో చర్యలు తీసు కోవాలని అధికారులకు సూచించారు. యూరియా బస్తాల సరఫరా ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు పరస్పర సహకారంతో పనిచేయాలని తెలి పారు. అదేవిధంగా రైల్వే వ్యాగన్ల నుంచి యూరియా బస్తా లను లారీలలోకి ఎక్కిస్తున్న హమాలీల దాహార్తిని తీర్చేందుకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని పెద్దపల్లి డిసిపి బి.రామ్ రెడ్డి సం బంధిత అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్,ఎస్సై నరేష్, వివిధ శాఖల అధికారులు,లారీ అసోసియేషన్ ప్రతినిధులు, హమా లీలు పాల్గొన్నారు.

## ఘనంగా చిట్యాల లో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు:



**చిట్యాల మే 21**

చిట్యాల మున్సిపల్ కేంద్రంలో చిట్యాల పురపాలక సంఘం కార్యాలయంలో గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ పందిరి గీత రమేష్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీ లక్ష్మీ సైదులు, కౌన్సిలర్లు సుధాకర్ , షేక్ షబానా అజీముద్దీన్ ,గాలి యాదమ్మ లింగయ్య ,కోనేటి ఎల్లయ్య , జేర్రిపోతుల సత్యనారాయణ, కుక్కల లతా రాజేష్ ,కుక్కల మోహన్, మునగాల సందిప రామ్ రెడ్డి మరియు కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు...

## శ్రమశక్తి అవార్డు గ్రహీత ఇంజ మహేష్ కు సన్మానం

**రాజపేట మే 21**



అవార్డు గ్రహీతను సన్మానించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా, రాజపేట మండలం, కాల్వపల్లి గ్రామానికి చెందిన.. ఐ ఎన్ టి యు సి -327 యాదాద్రి భువనగిరి జిల్లా ట్రెజరర్.. ఇంజ మహేష్ మేడే సందర్భంగా.. శ్రమశక్తి అవార్డు అందుకున్న సందర్భంగా గురువారం భువనగిరి జిల్లా, వివేరా హోటల్లో.. ప్రభుత్వ విప్, డిసిసి అధ్యక్షులు, ఆలేరు శాసనసభ్యులు. బీర్ల ఐలన్న శాలువా తో ఘనంగా సత్కరించి.. హార్ధిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ మున్సిపల్ చైర్పర్సన్... బర్రె జాంగిర్, ఎస్సీ ఉమ్మడి జిల్లా పరిశీలకులు... మందల కిరణ్ కుమార్, జిల్లా కార్యదర్శి, ఇంజ నరేష్, రాజపేట మండలం మాజీ వైస్ ఎంపీపీ రాము గళ్ళ కృష్ణ, కలకుంట్ల సంపత్, మంద శివ, గుడ్ల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్యకారక పదార్థాల నుండి కాపాడాలని వినతిపత్రం అందజేత:



**చిట్యాల, మే 21 :**

రైస్ మిల్లు నుండి వెదజల్లే నల్లటి బూడిద పొట్టు ఇతర కాలుష్యకారక పదార్థాల నుండి తమను కాపాడాలని కోరుతూ చిట్యాల పట్టణ కేంద్రంలోని ఎనిమిదో వార్డు ప్రజలు గురువారం మున్సిపల్ కమిషనర్ గురుస్వామిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిట్యాల పట్టణ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర రైస్ మిల్లు ద్వారా వచ్చే నల్లటి బూడిద, పొట్టు వల్ల తాము తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. ఈ సమస్య గత ఎన్నో ఏళ్ల నుంచి ఉన్నప్పటికీ ప్రజా ప్రతినిధులు గాని అధికారులు గానీ ఏమాత్రం పట్టించుకోవడంలేదని రాజకీయ పలుకుబడితో రైస్ మిల్లు యాజమాన్యం తమ కాలనీ ని కాలుష్యకారక బూడిదతో ముంచెత్తుతుందని ఆరోపించారు. ఈ సమస్యను పరిష్కరించి రైస్మిల్ యాజమాన్యంపై చర్యలు తీసుకొని మిల్లును పూర్తిగా మూసి వేయించాలని లేనిచో కాలనీవాసులం మిల్లు ముందు ధర్నా చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్ జిట్ట రవి, పాల రమేష్, బోడ రమేష్, పిల్లి యాదయ్య, దేవస్థాన డైరెక్టర్ పాల భవాని, జిట్టా మంగమ్మ, పోకల సరస్వతి, కుక్కల అనిత, చింత నీలమ్మ, పాల ఈశ్వరమ్మ, జిట్టా

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన చైర్మన్ శిరీష కృష్ణారెడ్డి

**18వ వార్డులో కౌన్సిలర్ గుదే వెంకటేష్ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులు**





**మేడ్చల్ నియోజకవర్గం, అలియాబాద్,**

అలియాబాద్ మున్సిపాలిటీ 18వ వార్డులో కౌన్సిలర్ గుదే వెంకటేష్ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వార్డులో సీసీ రోడ్లు మరియు అండర్ డ్రైనేజ్ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ శిరీష కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాలతి మాధవరెడ్డి, కౌన్సిలర్లు గాదె వెంకటేష్, కోడూరి మౌనిక దినేష్, సమల జశ్వంత్ రెడ్డి, ఏఈ సనా , నాయకులు, అధికారులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. వార్డులో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నామని నాయకులు తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదారులు, డ్రైనేజ్ సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు.

## సంధ్య ఫిలిమ్స్ బ్యానర్ పై రెండో చిత్రం ఘనంగా ప్రారంభం..







**యాదాద్రి భువనగిరి జిల్లా:**

**మే 21/ఆలేరు:**

ఆలేరు మండలం రాఘవాపురం గ్రామంలోని అన్నపూర్ణ సమేత స్వయంభు విశ్వేశ్వర స్వామి దేవాలయంలో సంధ్య ఫిలిమ్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న రెండో సినిమా షూటింగ్ గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఈ చిత్రానికి దర్శకుడు టి. రాము దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు టి. రాము మాట్లాడుతూ సంధ్య ఫిలిమ్స్ బ్యానర్‌పై నిర్మించిన తొలి చిత్రం 'గాలి' ప్రేక్షకాదరణతో విజయవంతంగా 32వ రోజు కూడా థియేటర్లలో ప్రదర్శితమవుతోందని తెలిపారు. ఇప్పటికే 'గాలి' సినిమా 25 రోజుల సక్సెస్ మీట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించామని, త్వరలో 50 రోజుల వేడుకలను చెన్నైలో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. తమ 'గాలి' సినిమాకు ప్రేక్షకులు అందించిన విశేష ఆదరణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సంధ్య ఫిలిమ్స్ బ్యానర్‌పై రూపొందుతున్న రెండో చిత్రం పూర్తిస్థాయి వినోదాత్మక కామెడీ చిత్రంగా ప్రేక్షకుల ముందుకు రానుందని దర్శకుడు పేర్కొన్నారు. చిత్రంలోని కొన్ని సన్నివేశాలను దేవాలయ ఆవరణలో చిత్రీకరించారు. ఈ చిత్రంలో బివి సుబ్బారెడ్డి, రోజా రాణి, రాంప్రసాద్ గురజాడ, అంజలి, చిన్ని, శ్రీకాంత్, శిరీష్, సుందరమ్మ, సురభి శేష కుమారి, సురభి వీణ తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారని తెలిపారు.

## అవంతి నగర్‌లో పర్యావరణ హిత అన్నప్రసాదం కోటి రెడ్డి

**శిరిడి సాయిబాబా ఆలయంలో ప్లాస్టిక్ నిషేధంతో స్టీల్ ప్లేట్ల వినియోగం**



**అవంతి నగర్,**

అవంతి నగర్ కాలనీ తోటలోని శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం ఉచిత అన్నప్రసాద కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ప్లాస్టిక్ కవర్లు, డిస్పోజబుల్ ప్లేట్ల వినియోగాన్ని పూర్తిగా నిషేధించి, భక్తులకు స్టీల్ ప్లేట్లలో అన్నప్రసాదం వడ్డించారు. గుడులు, పెళ్లిళ్లు, అన్నదాన కార్యక్రమాల్లో విస్తృతంగా వాడుతున్న ప్లాస్టిక్ వల్ల పెరుగుతున్న కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. స్టీల్ ప్లేట్ల వినియోగం వల్ల ప్లాస్టిక్ వ్యర్థాలు తగ్గడంతో పాటు ఆరోగ్య పరిరక్షణ కూడా సాధ్యమవుతుందని పేర్కొన్నారు. వేడి ఆహారాన్ని ప్లాస్టిక్ పాత్రల్లో వడ్డించడం వల్ల కలిగే రసాయన ప్రభావాల నుంచి ప్రజలను కాపాడవచ్చని వివరించారు. అలాగే మన పూర్వీకుల కాలం నుంచి వస్తున్న స్టీల్ పాత్రలు, అరటి ఆకుల వినియోగ సంప్రదాయాన్ని తిరిగి ప్రోత్సహించడం ఆనందదాయకమని పర్యావరణ పరిరక్షణ సమితి చైర్మన్ తెలిపారు. ప్లాస్టిక్ నిషేధాన్ని కట్టుదిట్టంగా అమలు చేస్తూ ఈ మార్పును తీసుకువచ్చిన ఆలయ కమిటీ సభ్యులు, స్వచ్ఛంద సేవకులను భక్తులు అభినందించారు. ఇలాంటి పర్యావరణ హిత కార్యక్రమాలు ఇతర ఆలయాలు, కాలనీలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ కె. గోపాల్ చౌదరి, జనరల్ సెక్రటరీ కృష్ణ, అగర్వాల్, రౌత్ రంగారెడ్డి,

## రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన్న నాయకులు**




**మేడ్చల్ నియోజకవర్గంఅలియాబాద్**

అలియాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. అలియాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ శిరీష కృష్ణా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిరీష కృష్ణా రెడ్డి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. దేశ అభివృద్ధికి, ఆధునిక భారత నిర్మాణానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలను నాయకులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాంటం కృష్ణ రెడ్డి, కౌన్సిలర్ సామల జశ్వంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుంకి బిక్షపతి, సీనియర్ నాయకులు కొంగ విఠల్, అబ్బాగౌని భాస్కర్ గౌడ్, కొమ్ము వినోద్, ముద్దం రాఘవ రెడ్డి, నాటకారి వెంకటయ్య, గోలిపల్లి నాగమల్ల రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొని రాజీవ్ గాంధీకి నివాళులు అర్పించారు.

## ఉపాధి హామీ కూలీలను కలిసిన వ్యాల్ల హరీష్ రెడ్డి

**:- ఎండ వేడిని తట్టుకునేందుకు**

**కూలీలకు టవల్స్,మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ**



**రామగుండం,మే 21**

అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామ శివారు రామ స్వామి కుంట చెరువులో పూడికతీత పనులు నిర్వహి స్తున్న కూలీలను బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ఆత్మీయంగా కలిశారు. వేసవి అధిక ఉష్ణోగ్రతలో వారు చేస్తున్న పనులను పరిశీలించారు. జీవనోపాధి, వేతనాలు, సంరక్షణ చర్యల గురించి మహిళ కూలీలను అడిగి తెలుసుకున్నారు. వేసవిలో ఉపాధి హామీ పనులను మధ్యాహ్నం లోపు వీలైనంత త్వరగా ముగించాలని కూలీలకు సూచించారు. అనంతరం 250 మందికి టవల్స్ పంపిణీ చేశారు. అదేవిధంగా ఎండ వేడికి దాహార్తి తీర్చేందుకు 500 మజ్జిగ పాకెట్లను స్వయంగా కూలీలకు అందజేశారు. అంతేకాకుండా వారితో కలిసి కొద్దిసేపు ఉపాధి హామీ పనులను చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆముల పెద్ద శ్రీనివాస్, ఉప సర్పంచ్ కరివేద ప్రవంతి-శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కొలిపాక శరణ్య- మధుకర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పుట్ట శ్రీనివాస్ యాదవ్, గౌడ సంఘం మాజీ అధ్యక్షులు మెరుగు రమేష్ గౌడ్, గౌడ్ సంఘం మాజీ ఉపాధ్యక్షులు బండి మహేష్ గౌడ్, కోల మధుకర్, గోలి ప్రకాష్, తరుణ్, జాహెద్ పాషా, అల్లి గణేష్, కదర్ల శ్రీధర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత:



**చిట్యాల మే 21 :**

చిట్యాల మున్సిపల్ కేంద్రంలోని 9వ వార్డుకు చెందిన గందూరి జగన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న చిట్యాల పట్టణ కారు అసోసియేషన్ సభ్యులు జగన్ కుటుంబ సభ్యులకు తమ వంతు సహాయంగా 20,000 రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కారు అసోసియేషన్ అధ్యక్షులు రుద్రవరం లింగస్వామి, ఉపాధ్యక్షులు అమరోజు వెంకన్న, కోశాధికారి నిరంజన్,

Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Printing Press, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : Rachamallu Madhavi. RNI Reg No :tel/2024/89323, Cell 6305026524, Email:janasangarshana@gmail.co